Regd No. N. 46 / M. 3813

102634

గోలకొండపత్రిక

ప్రతి సోమ గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬ ★ హైద్రాబాదు,దక్కన్. శా. శ. ౧౮౬౩ వృషసం॥ర పుష్యశు॥ ౧౧ (౨౯-౩-౧౩౫౧ఫ.) సోమవారము సంచిక ౬౬

హాంగుకాంగు జపానుకు లొంగినది

బెంమాజీ బ్రిటిషు వారి వశమైనది

మలయాలో యుద్ధము

మలయాలో బ్రిటిషుసేనలిప్పుడు పెరక్ నది ప్రాంతమున ఇపోకువాయువ్యమున నిలచియున్నవి. డిసంబరు ౨౭వ తేదిన ఇపోకుసమీపమున జపానుసేనలు వాటినెదిరించగా బ్రిటిషుసేనలు వాటితో పోరాడి వాటిని ధ్వంసముచేసినట్లు ఒకవార్త వచ్చినది. మలయాలో ఇంతకంటె యుద్ధ సమాచారము లేదు.

రంగూనుపై బాంబులు

జపానుకారి విమానాలు డిసంబరు ౨౩వ తేది ఉదయమున రంగూనుపై బాంబులు వేయవచ్చినవి. కాని అమెరికావారి విమానాలును, బ్రిటిషువారి విమానాలును వాటిని అడ్డగించినవి. అంతటఅవి చెదరిపోయినవి. కాని అనేక జపానీయ విమానాలు మింగలడోను మీదికిని, డాకుమీదికిని పోయి బాంబులను వేయుటచే కొన్ని భవనాలు, కొంత జనము నష్టమయ్యెను. కొందరికి గాయాలయ్యెవట. ఈ జపానీయ విమానాలు తిరిగి వెళ్లిపోవునప్పుడు బ్రిటిషు,అమెరికను విమానాలు వాటినెదిరించినవి బ్రిటిషువారివి మూడు విమానాలు నష్టమైనవట.

థాయిలాండు వ్యవహారము

థాయిలాండుకును బర్మాకును మధ్యసరిహద్దులోనుండి మెసరియాం గ్రామమునందు జపాను సేనలను అనేకోజా కొన్ని బ్రిటిషుపహరాసేనలు ఎదిరించి తిరిగివచ్చివేసినవి. బ్రిటిషువారి విమానాలు తూర్పుథాయిలాండులో ఒక విమానాశ్రయముపై బాంబులువేయగా అక్కడికొన్ని జపానీయ విమానాలును పెట్రోలున్న నష్టమైనవి- అయినను థాయిలాండు శత్రుదేశమని బ్రిటిషువారింకను ప్రకటించలేదు. మరి ఎట్టిదేశముగా భావించవలెనను విషయమున బ్రిటిషుప్రభుత్వమువారు అమెరికాప్రభుత్వమువారితో ఆలోచించుచున్నారు.

హాంగుకాంగులో యుద్ధము

హాంగుకాంగులోదిగిన జపానీయ సేనలో కొంతభాగమును బ్రిటిషుసేనలు డిసెంబరు ౨౨వ తేదినతరిమివేసినను ౨౩వ తేదిఉదయమునుండి తూర్పుసగభాగము హాంగుకాంగులంతయు జపాను సేనలవశములోనున్నట్లు వార్తవచ్చినది, పడమటి సగమునుకూడ ఆక్రమించుకొనుటకై జపానువారలు చేయుచున్నప్రయత్నమును బ్రిటిషుసేనలు, కనడావారిసేనలు, భారతీయసేనలును నిరోధించుచున్నవి. కాని జపానువారలు ఈసేనలకు సృష్టికిని చాలఎక్కువనష్టము కలిగించి క్రొత్తగా కొన్నిసేనలను హాంగుకాంగులో దింపగలిగినారు. డిసెంబరు ౨౪వ తేదివాటికి బ్రిటిషుసేనలు అంతకుముందురోజురాత్రి కోల్పోయినప్రదేశములో కొంతభాగమును తిరిగి వశపరచుకొనగలిగినారు. డిసెంబరు ౧౯వ తేదిన బ్రిటిషువారు జపానువారివశములో కొద్దికాలముగనుండిన వగాగునీఘాగు అనుచోట ఎదురుదాడిచేసి ఆచోటిని తిరిగిపట్టుకొనగలిగినారు. డిసెంబరు ౨౩వ తేదిన జపానువారి రెండునౌకలను బ్రిటిషువారి టార్పిడోబోటులు నాశనముచేసినవి. బ్రిటిషువారివిమానాలున్ను కొలూనువద్ద జపానునౌకల ఉపయోగార్థము ఉంచినచమురును నాశనముచేసివేసినవి.

హాంగుకాంగుసహాయార్థమై పోవుచున్న చైనాసేనలు హాంగుకాంగుకు ౪౦ మైళ్ళదూరమునందున్న శాంచుయిఅనుచోటికి చేరినవి. హాంగుకాంగుకు ౧౪ మైళ్ళదూరములో చైనావారిగొరిల్లా సేనలు పనిప్రారంభించినవి.

కా. టన్-కొలూను రైలుబాటపైనుండు మషక్సంఅనుచోటికి సమీపమున చైనావారిసేన అపోరాటము విజృంభించుచుండ ౨౭వ తేదీ కాంటోను క్యాంటనులనుండివచ్చిన క్రొత్తసేనలసహాయమువల్ల జపానువారలు చైనావారలపై ఎదురుదాడులుచేయుచున్నారు.

చైనాలో యుద్ధము

చైనాలోని చేకియాంగు, అన్వీ, కియాంగ్సి, హూపియన్ రాష్ట్రములలోని చైనాసేనలపై జపానువారలు ౨౭వ తేదిన పెద్దదాడిప్రారంభించినారట. బహుపెచాంగ్సాపై క్రొత్తగాదెబ్బతీయుటకై తాలోయి జపానువారలు ఉత్తరహూనానురాష్ట్రమందు చాలపెద్దసేనను చేర్చుచున్నారట.

బోర్నియోదీవివద్ద చర్య

బోర్నియోదీవిలో సారావాకుఅనుభాగమునకు సమీపంలో జపానీయసేనలను తెచ్చుచున్న ఓడలుకనిపించగా వాటిపై బ్రిటిషునౌకలును, విమానాలును దెబ్బలనుతీయుచున్నవి. ఇందువల్ల మూడుపెద్దఓడలును, ఒక పెట్రోలు తెచ్చు నౌకయు మునిగిపోయినవి.

డచ్చివారిపని

ఈయుద్ధమందుడచ్చివారి ఈస్టిండీస్ దీవులనుండి డచ్చివారివిమానములును, నౌకలును ఉడతభక్తియనుకొనుచు బ్రిటిషుమిత్రులందరి పక్షమున పనిచేయుచున్నవి- ఇంతవరకు ౧౬ జపానునౌకలను ముంచివేసితిమనివారనుచున్నారు-

ఫిలిప్పైనుదీవులలో యుద్ధము

ఈదీవులయందు జపానువారు మహోపట్టుదలతో పనిచేయుచున్నారు- సేనలను అపరిమితముగాచేర్చుచున్నారు- మనిలాదీవియందు లూజానుప్రదేశములో సముద్రతీరమందు మూడుచోట్ల జపానువారలు విమానాశ్రయములు ఏర్పరచుకొన్నారు- మనిలాదీవికి ఉత్తరమున ౧౫౦ మైళ్ళదూరమందుండు లిగాయన్ ప్రాంతమున జపానువారలు సేనలను అగూఅనుచోటికి సమీపములో దించగలిగినారు- ఈ లింగాయన్ ప్రాంతమందు డామార్టిస్ అనుచోటికి ఉత్తరమున అమెరికావారిసేనలున్నవి. మనిలాకు నైఋతిదిశయందు అంటిమోనాన్కు సమీపమున ౨౩వ తేది రాత్రి జపానువారలసేనలు దిగినవి బాటంగాస్ ప్రాంతానికికూడ జపానుసేనలు తేబడుచున్నవి. పొలా పెల్నాండో అనుచోటను లామాన్ దీవిపై సాబాంగ అనుచోటను, నాసుగ్బుఅనుచోటను జపానుసేనలుదిగినవి- ఈవిధంగా మనిలాకములో అనేకచోట్ల గొప్ప జపానుసేన మిక్కుటమైనది. విమానాలదాడులుఘోరమైనవి-అందువల్ల అమెరికావారలు తమసేనలను ఖాళీచేసిపోవుచున్నారు-ఇందువల్ల జపానుసేనలు అనేకవిమానాలదాడులను చేయుటకు తప్పదని ఆశయము.

వేక్ దీవిలోకూడ జపానుసేనలతో అమెరికాసైనికాధికారులకున్న సంబంధములునష్టమయినవి. జపానువారివశము కావచ్చునున్నది.

వమ్మైకాదీవిపైనను, జాపానువారి జలాంతర్గామినుండి దాడిచేయబడినవి-

రష్యా జపానుల రా

రష్యాజపాను ప్రభుత్వముల చారాలుజరుగుచున్నవి- ఏవి యుటలేదు_కాని ఈలోగా జపానువిమానాలు గోదాంలక్రింద ఒకరష్యానౌకనుముంచినవి- మరి మూడురష్యానౌకలు జపానుచే వశపరచుకొనబడినవి. ఇప్పుడురష్యావారు దీనికిప్రతిక్రియగా జపానుపైయుద్ధముచేసెదరాఅనునది ప్రశ్నగానున్నది బ్రిటిషువారు మాత్రము రష్యావారిని ఇందుకై ఒత్తిడిచేయరని అనుకొనుచున్నారు-

డిసెంబరు ౨౫, ౨౬వ తేదీల వార్తలు

డిసెంబరు ౨౫,౨౬వ తేదీలలో వచ్చినవార్తలు చాలతూర్పులను సూచించుచున్నవి- బోర్నియోదీవియందు సారావకు ప్రధాననగరమగు కుచింగులో జపానుసేనలుదిగినవట- హాంగుకాంగులో బ్రిటిషుసేనలకు చాలినంత నీరు లభించకుండ జపానీయ విమానాలు నీటి సౌకర్యాలను ధ్వంసము చేసినందువల్లను, అట్లు ధ్వంసము చేయుచున్న జపానీయవిమానాలను తరిమివేయుటకు బ్రిటిషువారికి చాలినన్ని విమానాలు లేకపోయినందువల్లను, మరియు హాంగుకాంగులోని సేనలకును, జనులకును జపానువారల విమానదాడులవల్ల చాలనష్టముకలిగినందువల్లను, సైనికాధికారులు బ్రిటిషుసేనలు ఇకప్రతిఘటన చేయజాలవని చెప్పినందువల్ల హాంగుకాంగును శత్రువుకు వదలివేసితిమని హాంగుకాంగు గవర్నరుగారు ప్రకటించినారు. చైనావారిసేనలు హాంగుకాంగుకు ౫౦ మైళ్ళదూరమందు కౌలాను, క్యాంటను రైలుబాటమీదనుండు వాష్లింగుఅనుపట్టణమును పట్టుకొన్నవట.

భారతదేశప్రధానసేనానియగు వేవెల్ గారు చైనాకుడిసెంబరు ౨౨వతేదినపోయి మార్షల్ చాంగ్ కైషేకుగారితోను అక్కడియితర చైనా సేనానాయకులతోను, అమెరికాసైనిక ప్రతినిధులతోను తూర్పుఆసియా ప్రాంతమందు యుద్ధచర్యలవిధానమునుగురించి చర్చించినారు.

ఇక ఫిలిప్పైనుదీవులలో మనిలానుండి సేనలన్నియు ఖాళీచేయబడినట్లు ప్రకటించబడినది. లింగాయన్ ప్రాంతమందు జపానుసేనలు ౨౪వ తేదిన మనిలానుండి ౧౧౦ మైళ్ళదూరములోనుండి బినలోనకు చేరినవి. లింగాయనుకు ఈశాన్యమున ౩౫ మైళ్ళదూరమున కొన్నిజపానుసేనలు బాగ్యియోవైపు పోవుచున్నవి.

ఆస్ట్రేలియా, న్యూజీలాండుల భయము

ఆస్ట్రేలియా, న్యూజీలాండులు దూరప్రాచ్య యుద్ధప్రాంతమందే యున్నవి. అందువల్ల శత్రువునుండి ఈప్రదేశములను రక్షించుటకూడ అవసరము, అందువల్లమధ్యప్రాచ్యమునకు పంపబడిన ఆస్ట్రేలియావారిసైనికులలో మంచిసమర్థులైనవారు ముఖ్యులుగానుండదగినవారలను ఆస్ట్రేలియాకు పిలిపించుచున్నట్లు ఆస్ట్రేలియాప్రధానమంత్రియగు కర్టిను గారు డిసెంబరు ౨౭వ తేదిన ప్రకటించినారు-

ఇండియాలో హడావుడి

కలకత్తాలోనుండి జనములేచిపోవుచునే యున్నది. జనులలోభయము ఎక్కువగానున్నది. శత్రువువల్ల మిగిలియున్నజనానికి నష్టముకలుగకుండుటకై అధికారులు చేయవలసినఏర్పాట్లను చేయుచునేయున్నారు. దక్కనులోకూడ ఇట్టిఏర్పాట్లుజరుగుచున్నవి. ఈవిధముగ జపానీయులను ఎదుర్కొనుటకై సేనలను ఒకచోటినుండి మ

౨వ పేజి చూడుడు

మాగాని పన్నునుగురించి మాకోరిక

ప్రపంచమునకెల్ల అన్నము నొసంగునదగు రైతువర్గము మననిజాంరాష్ట్రమున నితరరాష్ట్రములలోకన్న మిక్కిలి హీనస్థితియందున్నదనుట యదార్థము దీనికి ప్రతికతి రైతులు తరిసేద్యపుపన్ను చెల్లించ లేకపోవుటయే కారణము ఏలననగా బ్రిటిషుఇండియాలో తరిసేద్యముతోడి ప్రదేశములయందు ప్రతియేట కనీసము ౨౦ అంగుళముల-వర్షము కురియుచుండును దానికిమారు మనదేశమున మెట్టపు విధానమే ౨౦ - ౩౦ అంగుళముల వర్షమైన కురియుటలేదు ఇది దైవికము రెండవది ఇతరరాష్ట్రములలోనుండు నీటిఆధారములు చాలాయోగ్యమైనవై, పుష్కలముగా, సమయమునకు కేవలము నీరునిచ్చుటయేగాక కొన్నిచోట్ల తొలకరి వరదఅరూపకముగా రైతులతోడి పెంటబండ్లకు ఆయకట్టుకంతటికిని తగినంతవరకు నిలుపుచు భూసారమును వృద్ధిపరచునవియైయుండును, అయినను వానిక్రిందిరైతులకు నీరునొసంగినవి నిర్బంధములేదు వారలయిష్టము ప్రకారము భూమిని పైరునకు, పంటకు ఉపయోగపడుచుండును, అట్టినీరుకొరకై రైతులెంతమాత్రము శ్రమపడనవసరముండదు అనగా నిది పెద్దపెద్దచెరువులు, కాలువలయొక్క పరిపాలనము ఇక రైతులయొక్క-డబ్బు శ్రమవల్ల ఉపయోగపడు చిన్నచిన్నమత్తడులు, బావులు, కుంటలువానిసౌకర్యముగురించి, మెట్టభూమికన్న మెట్ట కుసంయితముగాచూడుము. సామాన్యతప్పురకం సర్కారువారు నీవిధముగా నియమము లేనివిధానమేర్పరుచుచున్నను, పయినచూపబడిన పెద్దజలాశయముల క్రిందిభూములకు నీటిపన్ను, వారికి మొత్తముకన్న నెక్కువగాజాలదు ఇకమనరాష్ట్రములో ౪-౫-(పాటేలు దక్కన రాష్ట్రీయపు వానిలోలు జలాశయములేవని చెప్పవచ్చును అందును యొక్కడివన్నియును పరాధీనములే అనగా ఆధారమునకు నీరురాకడ దైవాధీనము, నీరునిచ్చుట ప్రభుత్వాధీనము- అవసరమునకు సరిపోవు నీరులభించుట యదృష్టాధీనము-దీనికితోడు "ఒలోరబూపడావా" యనునిర్బంధసేద్యమొక్కటియున్నది ఈపరిణామము వచనీయము- నుఘకారీ తుదిలోగా నెప్పుడునీరువచ్చినను రైతు తరిసేద్యముకై పశువులు, పనివారలు, విత్తనములతో నడుముకట్టి సిద్ధముగానుండవలయును అప్పటికిని నీరురానిచో నారుమడిపంటకు పనిచేతనము, తనఖర్చులు కనికన్నిటికిని కౌరా ప్రేయగును. ఒకవేళతుదికాలలో నీరువచ్చి, తరిసేద్యపరచినను, కాలాంతరముపయితము ఫలించజాలదు ఈరెండుకారణములకులోనగి, సేద్యముచూపనిని నిర్బంధపుపన్ను నిర్ణయింపబడుట తప్పనిసరి కానిదేదంజేసినచిమ్మట నియతముచాలినంతనీరిచ్చెడిపూచీ సర్కారువారిపై నుండదు గదా అంతే నీరుచాలక పైరుబాత్తిగా బీజనష్టమైతే, యెక్కువతక్కువ పన్నుమాఫీచేయుట యే సదిమేలు-దానికిని మనవిపత్రము, పంచనామా, పహణీ, పర్యవేక్షణ, యిన్ని డొంకతిరుగుడులుండబట్టియే, నోరులేని రైతు పంటమాటకే మరచి పన్నుమాఫీకొరకు పాటుపడువారులనుండి పన్నులపరిహారాద్యతునిదరకు యాంత్రాముంచితే జిల్లాతాలుకదారులకు విధేయుడుగాకతప్పదు అనగా జమాబందియొక్క నిర్వచనమునకు పైమాటే కారణములు ఇన్నిచిక్కులుండియు పన్నుమాత్రము రాష్ట్రీయ పుహెచ్చుపంక్తియగు రు౧౧౦నుండి రు౨౦ వరకుండను ఇకపైరుతక్కించకుండా పారదుమెండకొరకపుసేద్యపుపనర్తనము

చిన్నచిన్నకుంటలు, బావులును రైతులు స్వంతవ్యయమువలన తయారుచేసికొని స్వంతశ్రమవల్లనే సాధించుకొనవలెయును వీనికిపొత్తు (ముస్తరకొజర్య) ఆనేనిబంధనయుండును అనగా కుంటలోకి నీరురాకున్నను బావిలో నీరులేకున్నను పన్నుమాత్రము తప్పచెల్లింపదు పైతరగతిపన్ను అకును, పొత్తుపన్నులకును యెకరమునకు ౨-౩రూప్యములకన్న నెక్కువభేదముండదు,

నీటిపన్ను, భూమిపన్నుల విభజన

సామాన్యముగా ననేకవిధముల చూచినను దేశమందలి లాభనష్టములలో రెండుభాగములు సేద్యగాడును-ఒకభాగము ప్రభుత్వమును పొందగల్గును కావున పెంతయునీరుపుపైరుతైవను సర్కారుభాగముపన్నుకై దుఃఆకాలభాగమును నష్టపెట్టకలయుద్దేశ్యముతో తక్కువ తనపనువానుఆకాలభాగము రాబడిపంటను నష్టపెట్టుకొనజాలదు-అనగా తక్కువ తేమవక్కాయమున్నను రైతుతనభూమిని సేద్యపరచక యుండజాలదు మరియును పొరుదలపై పరిరక్షణ మొకలగునవధర బాధ్యతలుకలుయిన రైతునకే యెక్కువగా నుండును- అందువల్ల విస్తృతపేస్యవిధానము (బిలాకర్సూ) కేవలము వనరుభాగమనిపించకతప్పదు

బ్రిటిషుఇండియాలోనే మంచిభూములకు పయితము భూమిపన్ను - నీటిపన్ను అనువిధానము కల్లకేయుటవల్ల కొన్నియాటంకములు- ఇప్పటికిను రాగలవు మనపొరకపుభూములలోని చాలాభాగము మొత్తముపైగా నిరుతేక పడావాయుండును నాచారము అనేకచోట్లగలదు- అందులోను తరముగా మెట్టసేద్యమునకు రాలేక పచ్చిక మేపుపకు గాని యుపయోగించుచోటనూ మురి యెక్కువసంఖ్యలోనున్నవి కావున నీరిభాగము మరి తభాభాకరముగానుండును.

బావిక్రిందిసేద్యము

బావిక్రింది సేద్యము నిశ్చయముగ రైతుకుపాదకరమే- సాధ, సామాన్య యుపయోగముగ బటిదే యాభ్యాసపట్టిక ఈక్రిందచూపించినదిమనతెలంగాణాలో సామాన్యముగా మోటపరంటికి రెండెకరములకన్న నెక్కువతరిసేద్యముగాజాలదు గాని మాయాలీపంట, రెండుకార్లవరకు తక్కువచ్చునని కలుపుకొంటె పట్టా అనగా ౩౦౦రూపాయాలవిలువగడ్డి, ౧౨౦ కొళ్లవిలువరూ ౩౦లు మొత్తమూపాలునకు ఒక్కమోటకురాబడి రు ౩౩౦రూపాయిమాత్రమే,

ఇకపెట్టుబడి — రు ౧౨౦ నౌకరులు (౨ కేతనము ప్రతివానికి రు ౬౦చొప్పున) రు, ౬౦ పశువుల (౬)కిసామాన్యపు ఖర్చు రు ౧౨౦ పశువులమేతకు- రు ౨౦ విత్తనములకు (౨) - రు ౨౦ కాటుకూలి- రు ౧౦ తొండముల-(౨) రు,౫ తొక్కనకిరక రిపేరు-రు ౧౫ యినుమ-కర్ర-(కొదువిపరికరములకు కనీసపు లెక్క రు, ౩౫౦

ఈవిధముగా సర్కారుపన్నుగాక మోట ఒక్కంటికి పెట్టుబడి పాలునకు రు ౨౦ కేవలము సేద్యనష్టమేరైతుభరి ౧౦ పన్నుచెల్లించవలసివచ్చును-పైగావారిలో నీరుదొరకకుండుట గాతి పెట్టికల్పి చుట-వంపులతోడించుట-మొదలగుతాత్కాలికములైన ఇబ్బందుల నేకములుండును అయితే యిన్ని కష్టనష్టములకోర్చియుతము నిరివిగా రైతుబావిక్రిందిసేద్యముచేసే చేయుచు దుటరెండుకు నిపుండేమా నగలనచ్చునా కాని వాటికి కారణములు రెండేరెండు- మనవ్యవహారమగు న్నము దొరకకున్న నేతప్పు నరుడు అకులను లెట్టునిపజాలడో అట్టులేతన ముఖ్యోద్యమమైనసేద్యముతో లాభదాయకమగు విధానము లేనిపట్లనే రైతునష్టమైనమరిరించి తనవైరాగ్యవృత్తియగు విధానమువదలడాగుట అనగా శోకపరిస్థితిలో గయితము ఉదగపోవలెనసునగు సేద్యపద్ధతులు రెండుగలవు- అందు మొదటిది నమ్మకమగు పారకముక్రింది తరిసేద్యము- రెండవది నల్లమట్టిగాని లేక బంకమట్టిగాగల ఖుష్కీసేద్యము నిశ్చయముగాని రటిలో కల్పైయొక్క సేద్యపువసతియున్న రైతుమాత్రముపైరిగా బావిక్రిందితరిసేద్య మెప్పటికినిచేయును- కావున నష్టదాయకమైనను లేకపోవుటయే బావిక్రిందిసేద్యమునకు మొదటికారణము, రెండవకారణము సర్కారుపన్ను నిర్బంధమే-

అయితే యీతరిపన్నులవిధానము కేవలము రైతునష్టపడవలయుననియే విధింపబడలేదు సాధ్యమైనంతవరకు యాదృచ్ఛికతో వనే స్పష్టింపబడినది- ఇంక ను యిటీవలి మాన్సూను ద్వారా దయాళువగుప్రభుత్వము అనేకవిధముల మాఫీలను ప్రసాదించుచున్నది- అయినను భూసారముతగ్గించుట వల్లను ఎండవాన మొదలగు ప్రకృతి సంపదలు సన్నగిల్లుటవల్లను కుటుంబయొక్క ధానముత రైతుల నుద్ధరించుటధర్మము- కొటికి (౧) అవిచ్ఛిన్నముగా అవసరమగువంతవరకు నీటినివ్వజాలు ట్టి పెద్దపెద్దచెర్వులు, కాల్వలక్రిందిభూములకురాష్ట్రీయపుభూములకువలెనే భూమిపన్ను నీటిపన్నులు నిర్ణయించుటయును(౨)తక్కినచెర్వులు అనగా రైతులయొక్కపరిశ్రమను కోరనివానిక్రింద నికేవిధానముగా పన్నువిధించి నిర్బంధపుసేద్యపద్ధతి దీనిచేయుటయును, (౩) రైతుసాయము గోరడి చిన్నచిన్నకుంటలు, వక్రకాల్వలు, బావులు, కొళ్లు, మత్తడులు వీనిపైపూర్తిగాఖుష్కీపన్నును విధియించి, ఖండితముగా రైతుయధీనముచేయుట గును యీవిధముగా మాడురూపములతో తరిసేద్యపు నిర్ణయించుటలో రాష్ట్రీయతరభూముల పంటపయిన పెన్నవరండుగా వానికిస్తులు నిర్ణయింపబడినచో యీదేశమందలిభూముల పయితముపంట రాబడిలో పన్నువ వంతుగాకేటాయుల చేర్పరచుటకై ప్రజానాయకులు, ప్రభుత్వము ఆలకించి విన్నవింతుమని నాయమాయక ప్రార్థన

ఇట్లు

హరికీర్తి

ఖాదీయనిచెప్పగానే మోసపోకుడు

మారమి ౧౦ సంవత్సరములనుండి ఈరాజ్యములోని మెట్టుపల్లికాగీరు మొదలగు గ్రామములలో ఆ.భా. మహారాష్ట్ర చర్ఖాసంఘమువారు సంవత్సరమునకు ౨ లక్షలకుమించిన ఖాదీని ఉత్పత్తి చేయుచు మాలుపట్టిన వృత్తులవారలను తేటదీవి జేనో పోషణమునకుమార్గము చూపుచున్నందువల్ల యీవద్భారతదేశములో "ఖాది" యుత్పత్తికేంద్రములలో మెట్టుపల్లిగూడ ప్రఖ్యాతి వహించినదనుట అత్యుక్తికానేరదు ఈఖాదీమాటు మహాపుణ్య ప్రజాశర్మయము మేము దేశసేవకులనుగొనువారలను అనుకూలింగా అభిమానించారములను అభ్యుదయమునకుకోరుచున్నారు ఇట్టిసంస్థల ద్వారమున నల్లభోగవిలాసముల కై పని జరుగుచునందుచేయని ఖాదీనిదించుచూపు ఖాదీ అట్టిఖాదీధరించకడము ఖాదీనికొనువారప్పుడు ఈ వర్తమాము జాగ్రత్తగాలసుని మనవిచేయుచున్నాను.

ఖా. ప్ర. సం. కార్యదర్శి,
మెట్టుపల్లి

వెట్టిచాకిరిబాధల పరిశీలన

(స్వ. వి.) గోలకొండ

గోలకొండ ఆంధ్రమహాసభపట్టిసంఘ కార్యదర్శులగు అరుట్లరామచంద్రారెడ్డిగారును, పట్టిసంఘ కార్యవర్గసభ్యులగు కె రామారెడ్డిగారును, చెల్లకొండలింగయ్యగారును, ఆంధ్రమహాసభా ధ్యక్షులగు రావినారాయణరెడ్డిగారి ఆజ్ఞానుసారము ౧౯ శుక్రవారము జాగీరుదారుల చేత పీడింపబడుచున్న చాకలిమంగలివారలనిజస్థితిగతులు తెలిసికొనుటకై వెళ్ళిరి. వీరిచ్చటికి వెళ్లిన తరువాత సిరుదావరుగారు భువనగిరి దువ్వంకాలుస్వామిగారి ఆజ్ఞపైవిచారణార్థమై గ్రామముచేరి, అప్పుడచటనున్న వారియందుచేరిన ఆవరిలో కట్టుకొనబడిన పన్నెండుగురి పేరుచూచి కొంటుచేసికొని చాకలిమంగలివాండ్లను వెంటపెట్టుకొని అక్కడ చేయబడినవివారములు తెల్పి మాటలు పెట్టుబడినపద్ధతిని-గద్దిపాముచూచి తిరిగి గ్రామములో చేరిరి. చాకలిమంగలివారి వాఙ్మూలము లిగొనిరి. ఇంతపూర్వము పెంపది హేను దినముల క్రిందట చాకలిమంగలివారు జాగీరుదారుగారి దౌర్జన్యములను తెలుపుకొనుచు క్రొత్త దొరగారికిని, నల్లగొండజిల్లాతాలుకాదారుగారికినిదరఖాస్తులుపంపుకొనిరి. భువనగిరికి పదిహేనుగురు చాకలిమంగలివారు ఎగ్గైనారువచ్చి తహశీల్దారుగారికి దరఖాస్తు పెట్టుకొని వారికొరకైపడి ఆవరియందు-చంటిపిల్లలు ఆవరియం ఆకలితో అలమటించి బాధలుపడుచున్నారని తెలుపుకొనగా వారమదినములతరువాత గోలకొండకువచ్చి వారి కష్టములను దూరముగావించెదనని వాగ్దానముగ చెప్పిరి. భువనగిరి దువ్వంకాలుస్వామిగారు వద్దకు దరఖాస్తుయిచ్చుటకై పోగావారు సెలవుపై పట్టణముపోయినారని తెలిసినందువల్ల తిరిగి ఆరోజు రాత్రి పదకొండుగంటలకు గోలకొండ చేరిరి-యూడగిరిపల్లెయుత్సవములు జరుగుచున్నదినములందుమన్యంబాపారావుగారు అచ్చట నిలిచియున్నారని చాకలిమంగలివాండ్లకు తెలియరాగా ఇరవైమంది స్త్రీపురుషులు అచ్చటికివచ్చి దరఖాస్తుపెట్టుకొనిరి- రెండుమూడుదినములలో విచారణ గావించి తీర్పుగావించవలసినదని ఆకేదర కాస్తుపైనిజాము అకేతసిరుదావరుగారి కీయవలసినదని కోరగా వారట్లు భువనగిరికి పంపిరి. అకేరుగిరుదావరుగారు చాకలి మంగలి వెట్టిమాదిగవారి వాఙ్మూలములు గైకొనిరి- పట్వారీవాఙ్మూలముతీసికొని చాకలిమంగలివారి జాగీరుదారుగారు పెట్టుబాధలు నిజమైనవని గోలకొండపట్టిసంఘకార్యదర్శిగారు వారితో మాట్లాడి చెప్పిరి. కార్యదర్శిగారు వెట్టిచాకిరి సంబంధించిన వాఙ్మూలము సిరుదావరుగారికిచ్చి తామ ఆంధ్రమహాసభపక్షమున అధ్యక్షులవారి ఆజ్ఞానుసారము విచక్షణార్థమై వచ్చినామని తెలుపుకొనిరి. ఈరెండుమూడుదినములలో భువనగిరి తహశీల్దారుగారు గోలకొండకు రానున్నారని సిరుదావరుగారు తెలిపినతర్వాత గోలకొండపట్టిసంఘకార్యకర్తలు ఆపరియందు దాదాపు రెండు మాసములనుండి కొత్తకోనచేయుచున్న పన్నెండుగురుడి చెలందు నివసించుచున్న దెబ్బనుండినిమాచిరి ఆంధ్రమహాసభాధ్యక్షులగు రావి నారాయణరెడ్డిగారు జనవరిమొదటివారము గోలకొండకు వచ్చి అంతట జరుపబడుచున్న వెట్టివిరోధకన సభకందుకై దయచేయుచున్నారని వ్యవహారికస్థైర్యముకలిగియుండుడని చెప్పిరి జనవరిమొదటివారము గోలకొండయందు బహిరంగసభ శ్రీరావినారాయణరెడ్డిగారి అధ్యక్షతన జరుగనున్నట్లు నల్లగొండజిల్లా తాలుకాదారుగారికి తెలుపుకొనబడినది.

ఆంధ్రమహాసభాధ్యక్షులగారి పర్యటన

జనవరి మొదటివారము ఉదయము పదకొండుగంటలకు ఆవనగామునందు ఆదేరోజున సాయంత్రము అయిదుగంటలకు నల్లగొండయందు జనవరి ..... సాయంత్రము గంటలకు గోలకొండయందుబహిరంగసభలు ఆంధ్రమహాసభాధిపతులగు శ్రీరావినారాయణరెడ్డిగారిఅధ్యక్షతలో జరుపనున్నట్లు తాలూకాదారుగారికి తెలుపుకోబడినది.

రాజాధరంకరణ బహద్దురుగారిజాగీరులో చేరిన ఘట్కేశ్వరంసమీపములో అంకుశాపురం లోకల్ ఫండుబోర్డు ఉన్నతపాఠశాల ఒకటి పురాతనమునుండి లేకయుండెడిది- ఇప్పుడు దాదాపు ఒకసంవత్సరమునుండి, ఇక్కడ విద్య తెలుగుభాషలో చెప్పబడుచున్నది. ఏమాత్రము చదువు ఫీజు లేకుండ విద్యార్థులకు విద్య చెప్పబడుచున్నది.

రాత్రిపాఠశాల ఏర్పాటు

(ఏ.-వి.) ఖమ్మంమెట్టు డిశంబరు ౨౨ ఆంధ్రమహాసభవారి ప్రచారఫలితము గాయిటీ ఇట్టి ప్రదేశము ఖమ్మంమెట్టు ఆంధ్రజనసంఘమువారిచే మామిళ్ళగూడెమున ఒక రాత్రిపాఠశాల ఏర్పాటుచేయబడినది. నిరక్షరాస్యులును, పగలంతయుకష్టపడి పనిచేయుకార్మికులు, కర్షకులు కాపీపనివారు, ఆంధ్ర డీలు,హరిజనులు మొదలగు వారలకు నివాసస్థలమైన శ్రీఅంజనేయపేట (ఎర్రగుంట)యందు ఏర్పాటుచేయుటలో పాఠశాలాస్థాపకులు సరియైనఆవసరమగు స్థానమును గుర్తించగలిగిరి-

పాఠశాల శ్రీ ముత్యాల్ల ప్రగడకృష్ణమూర్తిగారిచే ప్రారంభింపబడి నడుపబడుచున్నది- దానిని సక్రమమైనరీతిగ నడిపించుటకు ప్రత్యేక ఉపాధ్యాయుని ఏర్పరచుటకు నిశ్చయించిరి.

రైతులమొర

తాలూకా బోధనలోని కర్నపల్లిగ్రామములోని కొందరురైతులు నిజామాబాదు జిల్లాతాలూకాదారుగారికి నాయబ్ జాగీరుదారుక్రయు పటేలు పట్వారీలక్రయు అత్యాచారములను గురించి రోజువిజ్ఞప్తిపంపుకొనియున్నారు-మాదుగులతో పొంతపనులలో పెట్టిపట్టించుచున్నారనియు, పన్నుపనులక్రింద రసీదులియ్యరనియు తైబందీలో అక్రమముచేయుచున్నారనియు పోరంబోకులపై వారలఆక్రమణచేసుకున్నారనియు ఇంకను ఇట్టికష్టాలతమకు కలుగుచున్నవనియు తెలుపుకొన్నారు.

(స్వ. వి.) సూర్యాపేట, డిశెంబరు ౨౨

సూర్యాపేట గ్రామజనసంఘము ఏర్పాటుచేయబడి కొన్నిమాసములైనప్పటికి ఎంతయో ప్రశంసనీయముగా, కార్యక్రమము జరుగుచున్నదంటే అదిసూర్యాపేట అదృష్టమనిగాకున్నది. అది నుండిప్రతిపౌర్ణమి, అమావాస్యకు స్థానికరైతులేగాక, చుట్టుప్రక్కలగ్రామరైతులు, అత్యుత్సాహముతోఎన్నదూ, వందకుమించకుండ సమావేశమైయున్నారు

౧౯_౧౨_౪౧తేదీన శ్రీయుతకోటాటి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతలో ౧౫౦మందికి మించ నిరైతులు, సమావేశమై ఈదిగువ తీర్మానములు ఆమోదించారు.

కార్యదర్శిగా శ్రీయుత దండాల రంగయ్యగారు ఎన్నుకొనబడినారు- ఇదివరకుసంఘసభ్యులుగా చేరినవారిపట్టిక సక్రమముగాలేనందున దానినిసరిచూచి వచ్చే సమావేశమువరకు తయారుచేసి పెట్టుటకు శ్రీయుతదండాలరంగయ్యగారిని కోరనైనది- కౌలుపరిస్థితులనుగురించి ఈ సం॥రఘుపాసు,అధిక ముతో తనీఖీమురూపాయికి రూపాయిదిలకాల పరకు తగ్గించుటకుగాను యీ సరకే ప్రభుత్వము వారినికోరనైనది.

ఇప్పటినుండిపౌర్ణమి, అమావాస్యలకు సమావేశమై యుప్పుడుపట్టుదలగాయున్న ప్రతిమనుష్యుడుక రీసము నలుగురుసభ్యులను చేర్చుటకుకోరనైనది ప్రతిసమావేశములో రైతులకుకావలసినవిద్య వ్యవసాయాది విషయములపై ఉపన్యాసములివ్వబడెను

ఆంధ్రమహాసభాధ్యక్షులవారిరాక

బీబీనగరం, డిసెంబరు ౨౦

తే ౧౮_౧౨_౪౧ ఆ॥కారాఖు బల్లాజిల్లా సర్కిల్-తాలూకా కార్యకారిణీ సభాసమావేశమైయుండెను సమావేశములో పాల్గొనుటకై ఆంధ్రమహాసభాధ్యక్షులైన శ్రీయుత రావినారాయణరెడ్డిగారువచ్చియుండిరి పగలు పన్నెండుగంటలకు కార్యకారిణీసమావేశానంతరము సాయంత్రము నాలుగుగంటలకు శ్రీఎరుగని నారాయణగారి కిర్ని కాంపౌండులో సభసమావేశమయ్యెను. సమావేశమునకు దాదాపు ఒకవందమందిపాల్గొనిరి శ్రీరావినారాయణరెడ్డిగారు అధ్యక్షత వహించవలయునని శ్రీఎరుగని నారాయణగారు ప్రతిపాదించగ రెడ్డిగారుపప్పునూలంకృతులై అధ్యక్షపీఠమలంకరించిరి- శ్రీఅధ్యక్షులవారికి సభికులచే సంఘపక్షమున ఓ పి జల్ సుబ్బాగారు సన్మానపత్రము సమర్పించిరి.

ఉచితము

ఇదివరలో 0-8-0 ధరగల

అఖండమాలా

భగవద్గీత

తాత్పర్య సహితము

వలయువారు 3 అణాల తపాలబిళ్ళలు దిగువఅడ్రసుకు పంపండి

మేనేజరు

గోలకొండ పత్రిక హైదరాబాదు ద.

గోలకొండ గ్రంథాలయం

అనూయ

దీనిని లింగంలక్ష్మీ జగన్నాథరావుగారు పుస్తకరూపంగా ప్రకటించినారు- దీనికథ యేమనగా నుకేలు అను పద్యకావ్యాన్ని శ్రీవెల్లపిళ్ళవెంకటశాస్త్రిగారు వ్రాసి పైజగన్నాథరావుగారికి కృతి సమర్పించినారు, ఆగ్రంథములో శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు కొన్ని తప్పులుపట్టి విమర్శించినారు- ఉభయకవులును ఈవిద్యలో ఒకరి కొకరు తీసిపోనివారు కోడిపుంజులవలె నీపోనీపోమనిరేగేరకు యుద్ధంచేసే స్వభావము మన తెలుగుదేశకవులలో కొంతముందిలో పూర్వంనుండి పట్టుపడింది, కాలం మారిపోయింది ఈకవులు చిల్లరతప్పులపై భారతాలుగీరతాలు వ్రాసుకోవడం అవ్యాపదేశ కావ్యాలు వ్యాసాలు వ్రాసి ప్రకటించడం ఇంకన్నిరోద్దుపోనిపని. లోపమంతయు వీరిదేకాదు. ప్రకటించేపత్రికలదీ లోపం పత్రికలు సంతరలడి కవులతిట్లాటలను కొట్లాటలను ఆదేపనిగా ప్రకటించుతూఉంటే తమపత్రికకేదో ప్రచారంకలుగుతుందని భ్రమపడిఉంటారు- అది అబద్ధం-జనసామాన్యం ఇట్టివాదోపవాదాలు చదువుటకుసిద్ధపడినచో వారుముందుగా అమృతాంజనండబ్బీలు ఉంచుకోవలసియుండును- పండితులైనవారైతే ఇవిబాగుపాస్నిపనాంగా ఉండును- కావున మనతెలుగుపత్రికలిట్టి వాదోపవాదాలకు తావియ్యకుంటే కవిపండితుల పరస్పరవాగ్యుద్ధాలు జరుగ వీజరుగవు-పైగా ఈకాలంలో ఇట్టివిషహేతువులు. ఆంధ్రం దేశంలోని కవి పండితుల పరస్పరదూషణాది కోలాహలాలకు పత్రికలు వారుఇకముందైనముపూర్తిగాస్వస్తిచెప్పించవలెను

చదివింపులు

ఇదినిజాంరాష్ట్రమున పాల్వంచ సంస్థానము ద విద్యాశాఖాధికారియగు బ్రహ్మశ్రీ కొత్తపల్లి వెంకటరామలక్ష్మీనారాయణ శర్మగారికి విజయనగరమందలి "ఆంధ్రభారతీతీర్థమువారు "సాహిత్యవిశారద" అను బిరుదునొసగినందుకై ఆంధ్రభారతీతీర్థమువారికి కృతజ్ఞతను తెల్పుచు శ్రీశర్మగారినభినందించుటకు ౧౨-౧౧-౪౧తేది సాయంకాలము జరిపినవిందు పన్నాన సమావేశములకార్యక్రమమును ఆసందర్భమున శ్రీశర్మగారికి పలువురుపంపిన అభినందనసందేశములను ఒకచో చేర్చి ప్రకటితమైనట్టి కాప్రతుల చిన్నపుస్తకము. దీనిని రాజాకందిమళ్ళ వెంకటరామారావుబహద్దరు, పసేలునల్లపువీరయ్యమున్నగు నలుగురి విరాళములసహాయముతో వెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి, దుద్దుకూరువెంకటప్పయ్య చౌదరిగారలు ప్రకటించినారు. ప్రచురణకర్తల అడ్రసు: "ఆంధ్రవాఙ్మయసేవాసమితి, పాల్వంచ,"

ఆంధ్రహిందీసుబోధిని

వెల నాలుగుఅణాలు ౧౨౫ గ్రంథకర్తచదలవాడలోటినరసింహముగారు దొరకుస్థలము వెంకట్రామా అండ్ కో, బెజవాడ" ఇంకప్రసిద్ధిపొందిన ఇతరపట్టణములలోను

ఇది హిందీ భాషాభ్యాసముచేయు ప్రాథమికవిద్యార్థులకు అత్యంతోపకారి. నాగరలిపిలో హిందీపదములను వాటికి తెలుగువివరణమువ్రాసినారు- వ్యాకరణనియమాలు అవసరమగునంతవరకు చూపినారు- తెలుగులో హిందీభాషాధ్యయన పద్ధతులుబాగా వివరించి వ్రాసినారు హిందీలో పుల్లింగ స్త్రీలింగనిర్ణయము చాలాకష్టమైనవిషయం దీనినిగురించిఈగంథములో చాలాకొద్దిగావ్రాసినారు అదివిశేషముగా వ్రాయవలెను స్త్రీలింగములో వాడుపదాలప్రయోగం సరిగాలేకున్న హింద్విజారు వెంటనే తప్పుపట్టుదురు, భావసరిగారాదని నిర్ణయింతురు- స్త్రీలింగానికి కొన్నిగుర్తులు కొన్ని అపవాదములున్నవి. ఇవిని వరముగావ్రాయవలెను- ముందుముద్రణలో ఈలోపమును తీర్చగలరు- హిందీయొక్క అపరరూపము ఉర్దూ-దీనిలో ఫార్సీ అరబీపదాలు సగముపైగాచేరినవి. ఎన్నియెక్కువ ఫార్సీ అరబీపదాలు ఉర్దూలో చేర్చితే అంతగొప్పమౌల్వీగా మాహైదరాబాదులో భావింపబడుతారు హిందీలోను ఫార్సీ అరబీపదాలు అలవాటైపోయినవి- ఫార్సీమర్యాదను అర్థముచేసుకొనుటకై ఫార్సీపాండిత్యముకూడా అవసరము- హిందీ ముఖభాష కాదు- అట్లనచెప్పువారు జనులను వదించుచున్నారు- లిపిచాలాక్లిష్టమైనది ఉచ్చారణలోప భూయిష్ఠమైనది- వ్రాతలో చేసినఆకారముచేర్తురు. ఉచ్చారణలోదానినివదలి హలంతముగాఉచ్చరింతురు-మరిహిందీలో ఫార్సీఅరబీపదాలు చేరినవని సంస్కృతము ఈముఖ్యసగమువరకునిండియున్నది- కావున హిందీలోమంచి పాండిత్యముకోరువారెంత అవస్థపడవలెనో తెలుసుకోనుడు, హిందీవ్యాకరణము కూడాలోపభూయిష్ఠము-కొన్నిపదాలకు స్త్రీలింగమో పుల్లింగమో హిందీపండితులకే తెలియక పరీక్షకొట్టుచున్నారు- ఏదియెట్లున్నను మనతెలుగుదేశములో తెనుగుసరిగా రాకున్నను జనులకుహిందీవ్యామోహం ఎక్కువైంది- అట్టివారికిగ్రంథముతోడ్పడును

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర పుష్య శు॥ ౧౧

సోమవారము

వార్షిక నివేదిక

గో సంచికలో హైద్రాబాదు ప్రభుత్వమువారు ప్రకటించిన ౧౩౪౯ ఫసలీనాటి నివేదిక లోని కొన్ని విషయములను గూర్చి చర్చించియుంటిమి. ఇక తక్కిన విషయాలలో ముఖ్యమైనవాటిని గమనింతము.

రాష్ట్రములో ఆరోగ్యవిచారణ విషయములో ప్రభుత్వమువారు ప్రశంసనీయమగు కృషిచేయుచున్నారు. వైద్యులు కేవలము మందులిచ్చువారే కాక ప్రజలకు ఆరోగ్యవిధులను బోధించువారుగానున్నారు. మన రాష్ట్రములో మూడువిధములగు చికిత్సలున్నవి. పాశ్చాత్య పద్ధతిలోనుండు చికిత్సయే అతిప్రాముఖ్యత వహించియున్నది. ఈ చికిత్స చాలావ్యయయుక్తమైనది. మన బీదదేశానికిది సరిపోదు. దీనిని అందరి అందుబాటులో నుండునట్లుచేయవలెను డాక్టర్ల ఫీసులు అపారముగా నున్నవి. మందులు ఎక్కువగా చెల్లించుకొన్నను వారిమందులు స్వల్పక్రయములో లభించవు. అయితే శస్త్రవైద్యములో వారిదే పైచేయి. ఈవైద్యము నగరాలలోను జిల్లా తాలూకా ప్రధానస్థలాలలోను నున్నది. ఇక రెండవదర్జాది యూనానీ వైద్యము. దానికి లక్షలిచ్చి మంచిప్రోత్సాహము కలిగించుచున్నారు. ఇదియు విశేషముగా ప్రధానస్థలాలలోనే యున్నది. యూనానివైద్యమునకును ఆయుర్వేదానికి అంతగా భేదములేదని తలతుము. కనిష్ఠస్థానము వహించినట్టిది ఆయుర్వేదమే అది ప్రధానముగా పల్లెలలోనేయున్నది. దానికి సరియగు అవలంబనలేనందునను పల్లెజనులు ఆయుర్వేదవైద్యులకు ఇచ్చునది అతిస్వల్పమగుటచేతను మంచి ఆయుర్వేదవైద్యులు పల్లెలలో లభించుటలేదు. ఆయుర్వేదానికి నివేదికాకాలములో ఏదో సహాయం చేయుటకై ఒకప్రణాళికను సిద్ధముచేసినామని తెలిపినారు. ఒక్క హైదరాబాదునగరములో మాత్రమే ౨౬ ప్రభుత్వ యూనానీ వైద్యాలయము లున్నవి మొత్తముగ రాష్ట్రయూనానీ వైద్యముకై ౨ లక్షల ౯౩ వేల చిల్లర వ్యయమైనది జిల్లాలలో ౭౭ యూనానీ వైద్యాలయాలున్నవి.

విద్యావిషయములో పూర్వనివేదికకన్న హెచ్చుగా బళ్లసంఖ్యయు విద్యార్థులసంఖ్యయు పెరిగినవి. అన్నివిధములబళ్లు రాష్ట్రములో ౪,౨౩౪ ఉన్నవి ఖాస్గీబళ్లు ౧౦౨౪ ఉన్నవి. సర్కారీబళ్లపై ౧,౭౪,౨౭,౫౩౯ రూపాయిలు వ్యయమైనవి ఇందుకళాశాలలు చేరలేదు.

బీరారులో మంత్రప్రతినిధిగా ఒక ఏజెంటును ఏర్పాటుచేసినారు అతనికిగాను ఒక కచ్చేరీ యేర్పాటుఅయినది అతనిజీతము, అతనికచ్చేరీకర్చులు కలిసి ఎంత ఖర్చులగుచున్నదో తెలుపలేదు పూర్వము మనకు బీరారునుండి ఏటేట ౨౫ లక్షలు వచ్చుచుండెను. ఇప్పుడా మొత్తములో ఏజెంటుగారికచ్చేరీకిగాను కొంతవ్యయమగుచున్నది-ఇది అనవసరమగువ్యయమే. సెలజీతముపొందేఒకయుద్యోగిని ఏమిన్నీ పనిలేకున్నను ఏర్పాటు చేయుటకంటె హైద్రాబాదురాష్ట్రములో సంస్థానాలు పాయగాలు చాలా ఉన్నవిక దావాటియజమానులలో ఒకరొకనిగా అప్పుడప్పుడు ఉచితముగా ఏజెంటు పనిచేయుటకు నియోగించితే యీ నష్టం మనకు లేకుండాఉండగలదు.

ప్రభుత్వప్రకటనశాఖవారు ప్రజలకు బాగా తోడ్పడుచున్నట్లుగా నివేదికలో తెలిపినారు. మరియువారు ప్రభుత్వప్రటనలను(అడ్వర్ టైజుమెంటులను) తమలోనే కేంద్రీకరించు కొన్నామని తెలిపినారు కాని అందు కోర్టునోటీసులు చేరలేదనుకొందుము. కొన్ని పత్రికలు మున్సిఫ్ నాజంకచ్చేరీలకు ఉచితముగా పోవుచుండును- ప్రత్యుపకారముగా కాబోలు పై అధికారులు వారికికోర్టునోటీసులు పంపుచుందురని విందుము. ఇది ఉభయులకును లాభకారియగు పద్ధతియేకాని సరియైనదా కాదాయనునది మాత్రము వివాదాంశమే! రాష్ట్రములో నివేదికాకాలములో ౭౯ వివిధపత్రికలుండెను. అందు ౬ దినపత్రికలున్నూ ౧౦ వారపత్రికలున్నూ ఉండినవి ఈలెక్కలో సికిందాబాదు పత్రికలుచేరలేదనితలచుచున్నాము- బ్రిటిషిండియాలో నున్నట్టి పత్రికాశాసనము వంటిగా ఇంచుమించుగా ఉండునట్టి శాసనాన్ని ప్రవేశపెట్టుచున్నామని తెలిపినారు ఇంచుమించుగా అంటేఏమో! మరి అదియింతవరకు కూడా ప్రకాశమానంకాలేదు ఇదిచాలాఅవసరము పత్రికల స్వాతంత్ర్యము ప్రాథమికస్వత్వములలో ప్రధాన స్థానము వహించునట్టది. పత్రికలకు న్యాయస్థానముద్వారా విచారణజరిగిన తర్వాతనేరము సిద్ధమైన శిక్షయియ్య వలెనను సూత్రము ప్రధానమైనట్టిది

మతశాఖను గురించిన వివరాలిందు సంక్షిప్తముగా ఉన్నవి- మతసామరస్యములో ఆసఫ్ జాహీవంశమువారు ముఖ్య శ్రద్ధనువహించినట్టివారని తెలిపినారు అది అందరికిని తెలిసిన అంశమే. నివేదికాకాలములో దేవాలయములకును మసీదు దర్గాల రిపేరీలకు ద్రవ్యమిచ్చినామనియు మతవిషయముల విచారించుటకై ఒక కమిటీ ఏర్పాటై బాగా పనిచేసినదనియు తెలిపినారు ఆకమిటీలో సభ్యులెవ్వరో వారిప్రాతినిధ్య మెట్టిదో తెలియదు ఏదియెట్లున్నను వారు శ్రద్ధతో పనిచేసినారని విని సంతసించినాము-

నగరములో విద్యుత్తు బాగాపనిచేయుచున్నది- ప్రపంచమంతటను విద్యుత్తుతో అపారముగా పనితీసుకొనుచున్నారు- విద్యుత్తుతో లెక్కలేనిరీతి గాపనితీసుకొను దేశము ఒక్క భారతదేశమే- ప్రపంచములో విద్యుత్తునువాడుకొనుటలో భారతదేశము కనిష్ఠస్థానము వహించుచున్నది- మనదేశములో జలపాతముల వసతులున్నను, జీవనదుల సమృద్ధికి ఏమిన్నీలోపములేకున్నను వాటిద్వారా విద్యుత్తును సిద్ధముచేయక దేశాన్ని దరిద్రములో ముంచివేయు ఘనత భారతదేశానికే దక్కినది- మన హైద్రాబాదు రాష్ట్రములో ౬ కోట్లు వ్యయముచేసి ౬౦ ఏండ్లకాలములో రాష్ట్రమంతటను విద్యుత్తును వ్యాపింపజేయు ప్రణాళికనుప్రభుత్వమువారు సిద్ధముచేసి యుండిరి- కాని మనదురదృష్టవశమున ఎక్కడినుండియో ఘోరయుద్ధము విరుచుకొనిపడెను- విద్యుత్తు నిర్మాణాలు ఆగిపోయెను- వీటికై వ్యయముచేయవలసిన ద్రవ్యముయుద్ధానికి వినియోగమయ్యెను, మన ఇంగ్లీషుప్రభుత్వమువారుగెలిచినప్పుడుమనకునష్టము కలిగించిన నాజీలనుండి మనపై కాన్ని వడ్డీతోసహా వసూలుచేయవలసియుండును- ఇప్పుడు మనరాష్ట్రములో ౮ జిల్లా స్థలములలో విద్యుత్తును ప్రవేశపెట్టినామని తెలిపినారు- ఇంకా ౮ జిల్లాప్రధానస్థలాలలో ప్రవేశపెట్టవలసియున్నది అదియు తొందరగాకావలెను. విద్యుత్తును ఎక్కువగా పరిశ్రమలకై వినియోగించునట్లు చేయవలెను-

అర్కాలజీశాఖవారు ఒక గొప్పపనిని చేసినారని విన్నాము- అది తెనుగు శాసనాలను ఒకపెద్దగ్రంథమును ప్రచురించు విషయము- మనఅర్కాలజీశాఖవారేమిపనిచేయుచున్నారో వారెట్టిగ్రంథాలు ప్రకటించుచున్నారో మనకు తెలియదు- వారినివేదికలు పత్రికలకు అందచేయుటలేదు- అందుచేతమేము వారిని గురించిన విషయాలను ఎక్కువగా ఎరిగినవారము కాము- ఏదియెట్లున్నను వారు తెలుగు శాసనాలను ప్రచురించినందులకు ఆంధ్రులును ఆంధ్రచారిత్రికులును, నిరంతరము కృతజ్ఞతా బద్ధులైయుండగలరు- ఈనివేదికలోని విషయములన్నియు గతనివేదికకన్న ఎక్కువవృద్ధిని సూచించినవి- ఇంతకంటె యెక్కువ అభివృద్ధిని ముందు నివేదికలోచూచు కుతూహలము కలవారమైయున్నాము-

---

హైద్రాబాదులో పెద్దఉద్యోగుల మార్పులు జరుగనున్నవని వదంతులున్నవి. జిల్లాపోలీసు [illegible] గారి స్థానములో శ్రీ టి లా ఉద్యోగుల గనున్న టెయిలర్ గారు రానున్నారట. [illegible] గారును వెళ్ళిపోవుచున్నారట. వారి స్థానములో మెక్నాటన్ అనువారు రానున్నారట. టాస్కర్ గారి స్థానములో గ్రిగ్సన్ గారు రానున్నారని వదంతులున్నవి

ఒక స్త్రీ సహగమనము చేసినదనియు అందు చేరగిన ౧౦మంది నిందితులైనారనియు ఒకఅభియోగము హైద్రాబాదుస్పెషల్ మేజిస్ట్రేటువద్దవిచారణలో ఉన్నది విషయమేమనగా అదిలాబాదు జిల్లాలో బోంతలకాలా తాలూకాలోని భూటాయి అను గ్రామములో రంగయ్య అనునతడు ౩ సెప్టెంబరు నాడుమరణించెను- పోచమ్మ అనుపేరుగల అతని భార్య సహగమనముచేయు నని నిశ్చయించుకొనెను- పోలీసులకీసంగతి తెలిసి ఆమెను నిరోధించిరి- కానినిందితులు ఆమెకుసహాయముపడిరి- ౭ సెప్టెంబరునాడు ఆమెనుస్మశానముపై ఎక్కించి బాజాభజంత్రీలతో ఊరేగించి స్మశానానికితీసుకొనివెళ్ళి అచ్చటచితిపేర్చి కాయిపోసి ఆమెనుఅందుంచి కాల్చివేసిరి

.. ...

నగరంలో కిరోసిన్ నూనె ధర చాలాపెరిగింది నగరమునకు కావలసినంతనూనె దొరుకును, కావున ప్రజలుఅధికోరణ ద్రవ్యముపడ అవసరములేదు తమకు కను హైనం తమునూనెనూ తీసుకొన రెను అవి ముగా చేసిన ధర [illegible] అని ప్రభుత్వప్రకటనశాఖవారు ప్రకటించుచున్నారు

...

స్థానిక వార్తలు

అఖిలభారత వైద్యమహాసభలో హైద్రాబాదు మహామహోపాధ్యాయులు [illegible] ఉపన్యసించినారు. "వైద్యులు తమరోగులకై సేవచూపింపవలెను ఆరోగ్యసాధనంజనులకు చాలాఅవసరం- మన [illegible] కాలం వ్యర్థము చేయరాదు- ఈకాలములో మనజనుల శారీరకస్థితిని బాగా వృద్ధిచేయవలెను- జనులకు బలవర్ధకాహారకొదియా నిర్జయించుటవిహారమైయున్నది- యుద్ధానికిభటులుగా అర్హతలేని చాలామంది పనికిరానివారని నిరాకరింపబడిరి- దానికికారణము వారిబిడియతోకూడిన ప్రభుత్వసహాయముచాలదు-ధనికులును వైద్యానికి తోడ్పడవలెను-

..

హైద్రాబాదు గ్రుడ్డివారిచికిత్స ఆసుపత్రియందు [illegible] వారిప్రభుత్వమున్నూ యూగ్రుడ్డివారికి చేసినసహాయమునకు ప్రజలుకృతజ్ఞులైయున్నారు- అందుముఖ్యముగ [illegible] గారు ప్రశంసాపాత్రులు, మొత్తము ౩౦౦౦మంది గ్రుడ్డివారువచ్చియుండిరి వీరిలో ౬౫౦మందికి శస్త్రచికిత్సచేయబడెను- ఇకముందు జిల్లాలలోకూడ నేత్రవైద్యులపంపి ప్రజలకు సహాయపడుటకై ఏర్పాట్లుప్రభుత్వమువారు చేయుచుండినారు

హైద్రాబాదు యుద్ధసహాయకసంఘమువారు ఇంతవరకు ౬,౭౬,౩౧౦ కాసీలున్నూ, ౧౩౩౯౪౩ కల్డారులున్నూ వసూలు చేసినారు

హైద్రాబాదు నిమ్నజాతివిద్యార్థుల సభ [illegible] సాయంత్రము ౫-౪౫ గంటలకు ఆదిహిందూ సోషల్ లీగు బిల్డింగులో జరుగును-

... ...

మహామాత్యులవారు హైద్రాబాదు కోర్టు పర్యవేక్షణ [illegible] బహుమతి నాడు కావించిరి అంతటపరీక్షించిరి- పాతపుస్తకములు శాఖను చూచి అంతకముందు [illegible] దీసియుంచిరి-

.. ..

హైద్రాబాదులోజరుగుచుండిన హిందూస్థాన చరిత్రకాంగ్రెసుసభ [illegible] ముగిసెను ౨౦౦ మందిసభ్యులు వచ్చియుండిరి ముందుసంవత్సరం అలీఘడులో జరుగుసభకు శ్రీ యూసఫ్ హుసేన్ [illegible] అర్కాలజీశాఖాధికారిగారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు.

... ..

సర్ ఓయన్ లాలు హెటర్ [illegible] నిజాముగారి పిలుపుపై హైద్రాబాదుకు [illegible] డిసెంబరు నాడువచ్చుచున్నారు- [illegible] నాడు తిరిగిబొంబాయికి వెళ్లిపోవుదురు-

సర్ నాజీముద్దీన్ గారు ౨౯ డిసెంబరునాడు వచ్చుచున్నారు. వారు ౩-౪ దినాలుండి ముఖ్య నిజాంగారితో మాట్లాడి వెళ్ళిపోవుదురు-

. . . .

ఇండియన్ చరిత్ర కాంగ్రెస్సు [illegible] విశ్రాంతి [illegible] గారు వెళ్లిపోవుచు ఉస్మానియావిద్యాపీఠమును ప్రశంసించిరి. ఈ రాష్ట్రములో హిందూముస్లింఐక్యతబాగాఉన్నదని చెప్పుకొనిరి-విద్యార్థులకు మాతృభాషలో విద్యనుబోధింప చేయుటకు బాగా ప్రయత్నించవలెనని ముఖ్య నిజాంగారు తమకుండే ముఖ్యచరిత్రకాంగ్రెసుకు సంపినందులకు కృతజ్ఞతను తెలిపిరి

. . .

ఇత్తెహాదుకారెకర్ల జాల్సా లోజరుగనున్నది- దానికై ప్రతినిధులుగాపోవ జిల్లాలవారికొరకై హైద్రాబాదునుండి జాల్సాకు ఒకస్పెషల్ రైలు బండిని ఏర్పాటుచేసినారు

హైద్రాబాదులో జరిగిన అఖిలభారత వైద్యమహాసభకు ముఖ్య నిజాంగారు ఈ క్రింది విధముగా సందేశమంపినారు "మేము సంతసించుచున్నాము నారాష్ట్రములో పాశ్చాత్య యూనానీ ఆయుర్వేదములు అనుమూడువిధముల వైద్యాలుపనిచేయుచున్నవి- అన్నింటికిని తగినట్లుగా సహాయముచేయుచున్నాము. ఉస్మానియావిద్యాలయంలో ఉర్దూలో వైద్యవిద్య చెప్పించుచున్నాము- నారాష్ట్రవైద్యులు మీసభనుండి లాభముపొందుతారని ఆశించుచున్నాను-

దక్కను చారిత్రకశాఖకు అధ్యక్షులు గానున్న కొతవాలిసవాబ్ అలీయావర్జంగుబహద్దరుగారు ఈ విధముగా ఉపన్యసించిరి- "దక్కను చరిత్రవిధము ఒకటి దానిలో ఒక విశిష్టతఉన్నది అర్కాలజీశాఖాపరిశోధనకు గొప్పఅవకాశమిచ్చునట్టిది ఈభాగములో ద్రావిడులయొక్కయు ఆర్యులయొక్కయు సంస్కృతులసమ్మేళనము జరిగినది- అందు మొట్టమొదటి సామ్రాజ్యము ఆంధ్రులది క్రీస్తుపూర్వముల ఏడు బీరారులో ప్రాముఖ్యతవహించి గొప్పరాజ్యమును నడిపించి కొద్దికాల దగొప్పసహనము చూపినట్టివారు, తర్వాతచాళుక్యులువచ్చిరి- వారిలో రెండవపులకేశి చాలగొప్పవాడు అతనికెదురు హర్షుడు రాయబారాలంపినట్లుగా అజంటాలో చిత్రించినదిచూడవచ్చును, హైదరాలోని సామ్రాజ్యము తర్వాతరాష్ట్రకూటులరాజ్యము ఈప్రాంతములోనిదే తర్వాత ఖిల్జీలువచ్చిరి తర్వాత బహమనీరాజ్యమేర్పడెను మహమ్మదుషాహిరాజులలో ఖులీకుతుబ్ చాలాగొప్పవాడు. అతడే హైద్రాబాదుపట్టణాన్ని నిర్మించెను. అతనికాలములో మొట్టమొదట ఉర్దూకవులు ఇక్కడ నే మొదలిరి- ఔరంగజేబు ఈ గోలకొండ రాజ్యాన్ని జయించెను, ఆతనిచ్చినదేవాలయ ములఇనాములు ఇప్పటికివర్తించుచున్నవి తర్వాత అసఫ్జాహీవంశము రాజ్యరంభమ మొదలయ్యెను మొదటి ఆసఫ్జా అసాధారణ్యుడు- అతనిగురించి చరిత్రకారులు తగినట్లుగావ్రాయలేదు-తర్వాత హైద్రాబాదులో ఫ్రెంచివారును ఇంగ్లీషువారు ఏయేమి సంబంధములు కలిగియుండిరో అది చరిత్రప్రసిద్ధము- ఈప్రాంతములో ఫార్సీభాషలో చాలాగ్రంథాలు వ్రాయబడెను- వాటిలో కొన్నింటిని హైద్రాబాదు ప్రభుత్వమువారు ముద్రించుచున్నారు మరియు దక్కనుచరిత్రకు కావలసిన్ని చారిత్రకరికార్డులు ఈహైద్రాబాదుప్రభుత్వమువద్ద చాలాకలవు- అవియింతవరకు గ్రీకులవద్దనుండెను-వాటిని ప్రభుత్వమువారు తమఆధీనములోనికితీసికొని వాటి సహాయముతో చారిత్రిక అవసరమగు విషయాలను క్రోడీకరించుచున్నారు-దక్కను చరిత్రకు ఒక ప్రత్యేకశాఖనే ఏర్పాటుచేసి దాని బోధకై ప్రత్యేకపండితులను నియమించవలెను"

.. ..

యుద్ధమువలనహైద్రాబాదులో నిర్మాణ కార్యాలు చాలానిలిచిపోయియున్నారు-ఏతేది వరకు వాటిని అవిసర్దయించుటకై ఒకఅధికారుల కమిటీని ఏర్పాటుచేసినారు

... .

హైద్రాబాదు స్టేటు బ్యాంకు యొక్క ఏదు నూతనప్రకటించినారు- దానిప్రకారము బ్యాంకు మూలధనము ఒకకోటిరూపాయలు- ఒక టిన్నరలక్ష వాటాలుండును ఒక్కొక్కవాటాకు ౧౦౦రూపాయలు ౫౦,౦౦౦ వాటాలు ప్రభుత్వము వారుతీసుకొందురు- ౫౦,౦౦౦ వాటాలను ప్రజలు తీసుకొనవచ్చును- సంవత్సర వడ్డీ మూడురూపాయలు గ్యారంటీగాఇవ్వబడును-అధ్యక్షులు ఇంపీరియల్ బ్యాంకు లేక రఘునాథమల్ బ్యాంకులో ఫారములు తీసుకొని షేర్లు కొనవచ్చును

హిందువులకు సైనికవిద్య ముఖ్యావసరము

సావర్కారుగారి హిందూమహాసభాధ్యక్షోపన్యాసము

ఈడిసెంబరు ౨౪ వ తేదిన భాగల్పూరులో సమావేశమగునట్లు నిర్ణయించబడిన అఖిలభారత హిందూమహాసభకు అధ్యక్షుడుగ ఎన్నుకొనబడిన శ్రీవినాయక దామోదర సావర్కారు గారు ఆసభయందు చదువుటకై వ్రాసినఅధ్యక్షోపన్యాసమందు ఈక్రిందివిషయములు ముఖ్యవిషయములు:

మనహిందువులలో సైనికవిద్యావ్యాప్తిని పరిశ్రమాభివృద్ధిని చేయుటకై మనము ఇక్కడనాటు న్నిటికంటె ముందట మనశక్తికొలది యత్నించవలెను. ఇట్లుచేసినచో ప్రపంచమున ఏర్పడిన యుద్ధపరిస్థితిని హిందూయొక్క క్షేమమునకై సాధ్యమైనంతయెక్కువ ప్రయోజనవంతముగ వినియోగించుకొన్న వారమగుదుము.

భాగల్పూరులో అఖిలభారత హిందూమహాసభను జరుపదలచగా ప్రభుత్వమువారు ముసల్మానులను శాంతిభద్రతలనుగానుందుకు ఇరువురు హిందూమహాసభసమావేశము నిషేధించి, తమ్ముతానహిందువులు తమపౌరస్వాతంత్ర్యములను అనుభవించుటయే నేరమగునట్లుచేసినారు. భారతదేశమంతటను ఇదేవిధముగ హిందువులకు ప్రతికూలమైన పక్షపాతవిధానమును అవలంబించుచున్నారు. ముసల్మానులలోనివారల దురాక్రమణచర్యలను అడ్డుపెట్టుటవలన వారలకుపిచ్చిదేశముకలుగునని హిందువుల ఆలోచింపుచును ఇదంతయు చూచుచున్నారు. పైగా ప్రభుత్వమువారు నిర్బంధముగా తమచర్య న్యాయమేయనుచు అందుకు కారణము భాగల్పూరునందు ముసల్మానులు ఏకోద్దిమందియే యుండు ... చక్కగానుండునట్లు చేయవలసిన అవసరమేమనుచున్నారు. అఖిలభారత హిందూమహాసభను బ్రతుకనుండే జరిపినచో దానివల్లకూడ ముసల్మానుల ఆగ్రహావేశమువిజృంభించునని వారివాదము. అట్టిదిజరుగునని ప్రభుత్వమువారికి అనుమానమున్నచో, ఇతరదేశములవారలు తమన్యాయమునైన హక్కు అనుభవించుచుండుట చూచినమాత్రాననే విజృంభించు దుండగులను నిరోధించి శిక్షించుట వారివిధియైయుండెను. ఆకారణములో క్రిస్మసునందుకు జరుపుకొను క్రిస్తవులకు భారతదేశమంతటను హిందువులు, ఇతరదేశవారలు అనుమతించవలెనంటే అఖిలభారత మహాసభను చూచి ఉడుకుబోతుతనము ఎప్పుడునుపుట్టెను. అంతేగాక క్రైస్తవులపండుగలవల్ల హిందువుల పండుగలవల్లనైనా అట్టిఅఖిలభారత మహాసభలకు ప్రత్యేక సౌకర్యములు లభించునుగాదా.

అందువల్ల మహాసభవారు భాగల్పూరులో నిర్ణీతదినములలో తమ సమావేశములుజరుపుకొనిసామాన్యముగా పౌరస్వాతంత్ర్యహక్కులునాశనమున్నవనియు, ముఖ్యముగా హిందువులహక్కులు ఉన్నవనియు స్థిరపరచుకొనుటకు నిశ్చయించినారు. హిందువులపౌరస్వాతంత్ర్యములను ఈహక్కులను బోధించినను వారలుదానినిసహించునట్లుచేయవచ్చుననియు, ముసల్మానుల ఉడుకుబోతుతనము కంటెకూడ వారలు... అనుభవించునట్లు చేయవచ్చుననియు, శాంతిభద్రతలను రక్షించుటకు ఇదియుక్తమైనపద్ధతియనియు ప్రభుత్వమువారు గుర్తించవలెను. ఇప్పుడు హిందువులు సహించవలసినకాలము వచ్చినది. ప్రభుత్వముగాని మరెవరుగాని అవిహితముగ హిందూప్రతికూలవిధానమును అవలంబించిన సందర్భములన్నిటిలోను హిందువులు క్రియలోనను ఆక్షేపణను సత్యాగ్రహము చేయవలెను—ఈవిధముగ హిందువులగౌరవమునకు అవమానకరమైన సందర్భములలో ఎల్ల తమకున్న న్యాయములైనహక్కులను రక్షించుకొనుటకు ప్రయత్నించవలెను. ఇట్టి న్యాయములైన ప్రధానపౌరస్వాతంత్ర్యములు అనుభవప్రయత్నములో ప్రభుత్వముఎల్లప్పుడును అన్యాయముగా పోలీసుల చర్యగైకొనబడునని హిందువులను బెదరించుచున్నను బెదురుటకు రాదు.

నేడుస్వతంత్రమైన హిందూరాజ్యము నేపాళము ఒకటి యున్నది. అదినేపాళము! దానిప్రభువు హిందూమతరక్షకుడనుభావముతో హిందువులందరిచేతను గౌరవింపబడుచున్నాడు. నేపాళమునకు ఉభయసైన్యములను సమర్పించుచున్నాము. వారుహిందువుల పూర్వపుగౌరవమును సంరక్షించి, అంతకంటె గొప్పదగు భవిష్యత్తును సాధించవలెనను ఆశకును ప్రతినిధిస్వరూపముగ నుండువారు. హిందువుల అదృష్టవశముననే నేపాళప్రభుత్వప్రధానిగ ఉన్నవారిని అప్పగించినచో హిందువులయొక్క క్షేమములు భద్రముగనుండగలవు. ఇప్పటి నేపాళప్రధానియగు మహారాజాశ్రీ శంషేర్ జంగ్ బహదూర్ గారు నేపాళరాజ్యాభివృద్ధికృషినిబట్టి మొత్తముహిందువులభవిష్యత్తు ఉండునని ఇక్కడవెలుగొందగా ఎక్కువగా గ్రహించియున్నారు. నిజముగాహిందువులకొత్తదానివిధిని స్వరూపమునకు తెచ్చుట ఇపుడునేపాళముదే—హిందూరాజ్యమైననేపాళము ఈయుద్ధమందు బ్రిటిషుప్రభుత్వపక్షమునచేరి భారతదేశపు సరిహద్దులరక్షించుటకును, మరికొన్ని ఇతర రంగములలోచేరి శత్రువులదండయాత్రను నిరోధించుటకును మనసైన్యములైన గూర్ఖాసైనికులను పంపించినది. బ్రిటిషుప్రభుత్వమువారును ఇందుకు ప్రతిఫలముగ నేపాళమునకు టిబెటులోను, పంజాబుసరిహద్దులలోను ఒకప్పుడు గిల్గిటునందు మరియు లాహోరు క్రింద ... రాజ్యమైయుండె, బ్రిటిషువారిచే గ్రహింపబడినట్టి భూములన్నియు తిరిగి ఇచ్చివేయుటయుచితము.

హిందూమహాసభ హిందువులలో కలిగించిన ప్రబోధముచే కాంగ్రెసుదుర్గము భేదించబడినది—జాతీయతఅనుపేరుతో గాంధిగారి మతమునకనుగుణముగా తామూహిందువులమనుసంగతిని మరచిపోయిన కోట్లాదిమంది హిందువులు ప్రస్తుతము జాతీయతకు దేశసేవకును మనసంఘము ఏకత్వభావముతో కలిసియున్న విచారములోపడి తమ హృదయాంతరాళములలో హిందూ మహాసభ హిందువులకై పాటుపడుచున్నదిగదాయని సంతోషించుచున్నారు. వారలుఇప్పుడుగాకున్న రేపైనను వారికి తటవాలేమహసభమున సంతోషముతో చేరగలరు.

ఎట్లయిననేమి, ఇకఈదేశపు ముసల్మానులు తమకేదో లోకోరతనను, భవితవ్యమును ఒప్పుకొని, గంధర్వనగరముల నిర్మాణములతో ఆనందపడుచుండుట మానవలసినసమయమువచ్చినది. తాము అల్పసంఖ్యాకులమనియు, ఇప్పటిహిందువుల అధిక సంఖ్యాకత్వమును ఏమాత్రమైనను తక్కువచేయుటట్లు తగ్గించుటకు ఎంతమాత్రముకూడ ఇపుడవకాశములేదనియు వారలు తెలిసికొనదగును. శాసనసభలలోగాని మంత్రివర్గములలోగాని నేను వారలజనసంఖ్యనుబట్టి వారలకు ఉండవలసినంతమంది ప్రతినిధుల సంఖ్యకంటె ఎక్కువగా ఒక్కరైనను వారలకుండనిత్తురనే ఆశవారుపెట్టుకొనరాదు, ఇకపంజాబును ఇతరరాష్ట్రములను ఇండియానుండి చీల్చి పాకిస్తాను ఏర్పరచవలెనను వారియుద్దేశమును సమాధానముహిందువులుకూడ అప్పనిస్థానమును హిందుస్థానమనుచు చెర్చిమరల హిందూరాజ్యము హిందూకుష్ పర్వతముల వరకు వ్యాపించునట్లుచేయవలెనని కోరవచ్చునని వారుగ్రహించదగును.

హిందూమహాసభ తనకున్యాయముగా రావలసినదానికంటెగాని, భారతదేశంలోని హిందూభిన్నులైన అల్పసంఖ్యాకులకు వారలజనసంఖ్యనుబట్టి ఇవ్వదలచినపద్ధతికంటెగాని ఎక్కువఒక్కఅంగుళమైనను కోరుటలేదు, ఇదియేఉచితమైన జాతీయతయొక్కలక్షణము—దీనినిబట్టి హిందువులకు న్యాయముగ హక్కుదానిలో ఒక్కఅంగుళమైనను ముసల్మానులకుగాని మరెవరికిగాని జాతీయసమత్వమను పేరిటవదలుకొనరాదు కారణమేమన వారలుహిందువులుకారు, కానికాంగ్రెసు, ఫార్వర్డుబ్లాకు, ఇంకను భారతదేశమందలి అట్టిఇతరసంస్థలన్నియు ఇట్టిజాతీయతాలక్షణము వను భారతదేశములోనున్న వారందరును ఒకజాతియనుపేరిట విరుద్ధముగవర్తించినవి.

బ్రిటిషుసైనికాధికారికి శిక్ష

భారత దేశంలో మెయిలు బండి నాటకం పెట్టినందుకు

హెచ్.ఏ. జాన్సన్ అనుయతారకియుడు పంజాబురాష్ట్రమందు ఒకసైనికాధికారి— అతడు సరిహద్దుమెయిలులో ప్రయాణము చేయుటకై పోయిన అక్టోబరునెలలోని పరశురామనుండి అమృతసరుకువచ్చిరి—మొదటితరగతి పెట్టెలో తనకుచోటుకావలెనని వారడిగిరి—అక్కడ ప్రకారము వారికిఇవ్వబడినది—కాని ఆడబ్బాలో అక్కడెంటూఅహమ్మదుఅను భారతీయుడుకూడనుండెను—ఇతడు సైనికాధికారియే— ఈయనచూడగనే జాన్సను కావాడబ్బాలోఎక్కనని రైలుబండి దొరయొక్కపామ్రతేకుమ మాటుపాయలులాగి, బండినాపి, రైలుఅధికారులనుతిట్టెను—దానిపైఅతని మీద అమృతసరునగరము[?] దొర మేజస్ట్రేటువద్ద రైల్వేచట్టముప్రకారము అతడు నేరముచేసినట్లు దావాతేబడినది—మేజస్ట్రేటు నేరముఋజువైనదని అతనికిమూడుమాసముల సాధారణశిక్షయు, రూ.౫౦౦ జుర్మానాయును విధించబడినవి. ఈ తీర్పు ఈ డిసెంబరు౧౨ వ తేదిన వినిపించబడినది.

తెలుగుపైద్యవలహా ఉచితము.   (పతిచోటను ఏజంట్లుకావలెను.)

సాధన ఔషధాలయము

ఢకా, [బెంగాలు]

అధ్యక్షః- డాక్టర్ జోగేష్‌చంద్రఘోష్. (ఆయుర్వేదశాస్త్రి) M. A., F. cs., (లండన్) M. P. S. (అమెరికా) పూర్వము భగల్పూరు కాలేజిలో రసాయన శాస్త్రవేత్త.

వసంత కుసుమాకర రసము

వారమునకు రు 3-0-0

అతిమూత్రము, క్షయ, మొదలగు సమస్త మొండి దీర్ఘ భయంకరవ్యాధులను పటాపంచలు చేయును. అనుపాన భేదములతో అన్నిరకముల దగ్గులు, మేహములతగ్గి శరీరమునకు మంచిబలమును పటుత్వమును వొసగును, ప్రతివారలకు వసంతకుసుమాకరముయొక్క గుణము తెలిసియున్నదగుటచేతను, గ్రంధవిస్తరభీతిచేతనూ వ్రాయుటలేదు— తరతరాలు—వారాయుశాస్త్రమునకు ప్రతి మేహవ్యాధులను పాతమొందించును, వసంత కుసుమాకరరసము సేవించినంతనే చెట్టు చిగిర్చినట్లు క్రొత్తఆరోగ్య ముద్భవించును. నపుంసకత్వమును తొలగించుటకు, శుక్లనష్టమును మాన్పుటకు వసంతకుసుమాకరము ... ప్రకాశించినట్లు అన్ని వసంతకుసుమాకరములలోను మాకంటెను వసంతకుసుమాకరము ప్రకాశించుచున్నది, మిగత వివరములకుమాకువ్రాసి బడయుడు,

సర్వ జ్వర వటి (రిజిష్టర్డు)

(The Death Blow To Malaria)

16 మాత్రలధర రూ 1-0-0

ఇప్పటికి కనిపెట్టబడిన మందులలోకెల్ల సర్వజ్వరవటి, అన్ని విషమజ్వరములను నివారించ చేయుటకు గొప్పమందు. వృద్ధిఅయిన ప్లీహ మనుకులాగని లిక్షణ వలన ఏర్పడు, దీర్ఘజ్వరములను, కలరా టయిఫాయిడ్ మొదలగు విషజ్వరములను, అంతర్ బహిర్జ్వరములను తగ్గింపగలిగిన శక్తి సర్వజ్వరవటిలో యిమిడియున్నది.

ఇందులో క్వైనా ఎంతమాత్రమును కలసియుండలేదు

అన్ని సమయములందును నిర్భయముగా వాడదగినది సర్వజ్వరవటియొక్క ప్రత్యేకగుణములు (1) ఉష్ణమును తగ్గించును (2) మలబద్ధకమును తొలగించి ఆకలి కలిగించును, (3) రక్తమును శుద్ధిచేయును. (4) తాత్కాలిక జ్వరములలో రెండుమాత్రలు సేవించినంతనే ఆశ్చర్యకరమైన గుణమునిచ్చును దీర్ఘమలేరియా క్రిములను తుదముట్టించుటకు ఒకవారము, అన్నో వారమో వాడవలెను—

అన్నివివరములకు ఆంధ్ర నిజాం, సీడెడ్ జిల్లాల ప్రతినిధులు, శ్రీనివాస మెడికల్ అండు ప్యాన్సిమార్టు రేపల్లి (గుంటూరుజిల్లా) శారదాష్టోర్సు వజీర్ యేజంట్సు 3408 కింగ్సు వే, సికింద్రాబాదు.

మహకమా నిజామత్ అబ్కారి సర్కార్ ఆలి ప్రకటన

సెమాహి అవ్వల్ సన్ ౧౩౫౧ ఫసలి జాగీరాతు కల్లు అమదని చెక్కులు ఇవ్వడము మరియు వాటిలెక్కలు తెలుసుకోవడము ఈమహక్మా దఫ్తరములో క్రింద నుదహరించిన తారీఖుల ప్రకారము కాగలదు-

చక్కులుపంచేడి తారీఖులు:- ౫ నుండి ౯ ఇస్ఫందారు ౧౩౫౧ ఫస్లి, ౧౫ ఇస్ఫందార్ ౧౩౫౧ ఫస్లి మరియు ౧౫ అర్దిబెహెస్తు ౧౩౫౧ ఫస్లి.

లెక్కలు తెలుసుకోవడముకు తారీఖులు:- ౮ నుండి ౧౧ ఇస్ఫందార్ ౧౩౫౧ ఫస్లి-

అందరు జాగీర్దారుసాహెబ్లు మరియు మఖ్తాదారు సాహెబ్లు పై నియమింపబడిన తారీఖులలో చక్కులు తీసుకునే ప్రయత్నము చేయవలయును-

సదర్ద్గార్ నాజం అబ్కారి

సువాసన యుక్తమైన ... క్లోరిన్ సబ్బు మీ చర్మము మృదువుగను ... చేయును ... చర్మము ... గ్యముగానుంచి చర్మ రోగములు రాకుండజేయు ... వాకక గుణమున్నది, చర్మమునకు నవుగాని, నొప్పిగాని గలుగదు.

... ఔషధయుక్తమైన టాయిలెట్ సబ్బు

TOILET SOAP

9 వ వారము

మినర్వావారు కృషితో

మనదేశమున కర్పించిన

చారిత్రక చిత్రమే

సికందర్

నటులు: పృథ్వీరాజ్, లాలా యాకూబ్, వనమాల, మీన, షీల

మరియు పుకార్ చిత్రమును తయారుచేసి ప్రఖ్యాతివహించిన

సొహరాబ్ మోడియే ఈచిత్రమును

డైరెక్టు చేశాడు!!!

నిషాత్ సినిమా

(పూర్వపు సెంట్రల్‌లో)

కావలెను

అన్నివిధములైన మంచి కొమ్ము, ముత్యపుగుండీలను అమ్ముటకు టోకు వ్యాపారస్థులు, మర్యాదగల కమిషనుఏజంట్లు కావలెను.

చౌకధరలు రకమునుబట్టి ఒడంబడియుండును

దయచేసి ఈక్రిందివారికి వ్రాయుడు: —

జె. సీల్ అండ్ కంపెనీ

బరైఖాలీ (Barai khali)

ఢక్కా (బెంగాల్)

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

యుద్ధముచే నేర్పడిన పరిస్థితుల వలన మొహర్రం (Muharrum) సెలవులకు తగ్గింపుచార్జీలు ఈ సంవత్సరము ఇవ్వబడవని మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే పరిపాలక వర్గమువారు తెలుపుటకు చింతిల్లు చున్నారు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు

ఆంధ్రరాష్ట్రము

——

అధ్యక్షులు గవర్నరుగారితో సంభాషించుట

డిసెంబరు ౨౨వ తేదినుదయం ౧౧గంటలకు ఆం-మ- సభాధ్యక్షులు సర్ -విజయానందగారు మద్రాసు ఫోర్టుసెంటుజార్జిలో గవర్నరుగారిని చూచిరి విశాఖపట్టణమహాసభలో తీర్మానింపబడిన "సర్వాంధ్ర రాష్ట్రస్థాపన"ను గూర్చిన తీర్మానమును గవర్నరుగారి కందజేసిరి- దాని గూర్చి అంశములు వారితో చర్చించిరి- గవర్నరుగారు సానుభూతితో వినినట్లు తెలియుచున్నది తరువాత సర్ విజయ గారుప్రధాన కార్యదర్శిగారినికూడ చూచిరి.

ఇట్లుసంభాషించివచ్చినతరువాత సర్ విజయ గారిని పత్రికల ప్రతినిధులు చేసిన ప్రశ్నలకు వారిట్లు సమాధానములిచ్చిరి-

ఆంధ్రరాష్ట్రమును శీఘ్రముగాఏర్పాటుచేయువిషయములో ఆంధ్రమహాసభవారు ఆమోదించినవిజ్ఞప్తిని గవర్నరుగారు చాలఆదరముచూపి, ఆవిషయమునుగురించి తనప్రభుత్వము యుద్ధానంతరము మంచిగాఆలోచించగలదని చెప్పిరి

ఇప్పుడు మదరాసు ప్రభుత్వము ఆదాయవ్యయములనుండిఆంధ్రరాష్ట్ర ఆదాయవ్యయములను విడదీయవలెనని నేనుసూచించగా ఈసారి ఆదాయవ్యయములెక్క నిర్ణయమైనందున ముందుముందు దానివిభాగమునుగూర్చి తామాలోచించగలమనిరి- మదరాసుఅసెంబ్లీవారు ఆమోదించి ఇండియామంత్రిగారికి పంపించినట్టి తీర్మానమును గురించి అధికారవ్యవస్థప్రకారము తమ తెలిసిన సంగతులమేరకు వేరేఅంశములను చర్చించుటకు వారిష్టపడలేదు.

దత్తమండలములు మనతో ఏకీభవించునది లేనిది వారడిగినారు అందుకు నేను సమాధానముగ (గోదావరి జిల్లాల) మే సర్దుబాటుచేసికొనవలసియున్నదియు, ఆగుటకై నేను ఫిబ్రవరి నెలలో జిల్లాలకు సభ్యులసంపాదనకై పోవుచున్నాననియు చెప్పితిని

ఆంధ్రరాష్ట్రము స్వయముగా నిలువగలదాయని వారడిగినారు- అందుకు నేను స్వయముగా నిలువగలదేగాక, అందరును ఒక్కరకముగా ఒక కుటుంబమువలె సుఖముగాకూడ నుండగలదని చెప్పినాను, మరియు నేను వారికాలములో ఆంధ్రరాష్ట్రసిద్ధిఅయినచో వారిపేరు చరిత్రయందు ప్రసిద్ధిగలదై యుండగలదని చెప్పినాను

ప్రధానపట్టణమును గూర్చి వారుప్రశ్నించినారు అందుకు నేను మదరాసు పెండటముప్రధాన నగరముగ నుండగలదనియు, కొంతకాలము తర్వాత ఆంధ్రదేశమధ్యమున ఎక్కడనైన ఏర్పాటుచేసికొనగలమనియు చెప్పినాను"

——

ఆంధ్రమహాసభ

కార్యనిర్వహక సమావేశము

౨౧ డిసెంబరు ౨౧ నాటిరాత్రి మదరాసులో సమావేశమయి కావించినతీర్మానములలో యీక్రిందిదొకటి తీర్మానమైయున్నది

హైదరాబాదు సంస్థానమందలి ఆంధ్రులకు ఉర్దూభాషద్వారావిద్య నేర్పుట, ఆ సమావేశములకుపుట ఆంధ్రభాషను పరిష్కరించి, విజ్ఞానమునకును తీరనినష్టమును కలిగించుచున్నందున, ఇకమీదనైనను శ్రీనైజాం ప్రభుత్వమువారు అచ్చటి ఆంధ్రులందరకును ఆంధ్రభాషద్వారానే విద్యావ్యవహారములను జరుపు నేర్పాటులను సత్వరముగ చేయవలెనని ఈసభవారు హెచ్చరించుచున్నారు"

"దక్షిణాంధ్రమున ప్రచారము చేయుటకు శ్రీమాకేపల్లి రామచంద్రశాస్త్రి, వరపింవాదే వరసత్యనారాయణ, భట్టా రాఘవాచారిగారు వెళ్లవలెను"ని కోరబడిరి (ఆంధ్రపత్రిక)

గాయకులు పల్లెగీతములను పాడవలెను

——

శ్రీద్వారం వెంకటస్వామి నాయుడుగారి ఉపన్యాసము

——

౨౨-డిసెంబరు ౧౯౪౧తేది మదరాసు సెనెటుభవనములో "సంగీతపరిషత్తు" సమావేశమయినది-దానికిఅధ్యక్షతవహించినశ్రీద్వారం వెంకటస్వామినాయుడుగారు కర్ణాటక సంగీతమును గురించి యిట్లుపన్యసించిరి-

కర్ణాటకసంగీతముయొక్క వైలక్షణ్యము

కర్ణాటక సంగీతములో నేనేమియుశోధన చేయలేదుగాని దానిపోషణము మాత్రము జాగ్రతతో పరిశీలించితిని పాశ్చాత్య, హిందూస్థానీ సంగీతములను అర్థముచేసుకొన యత్నించితిని- పాశ్చాత్య గాయకులందరికులు తీసులు వాయించు విధానమునుగ్రహించి వారిపద్ధతులను కర్ణాటక సంగీతమున పొందుపరుపవలెనని నేనాయని విచారించితిని కాని నాయత్నములు నిష్ఫలము లయ్యెనని చెప్పవలసివచ్చినది ఏలయన, నేను సాధనసమయమున నేర్చినవానిని ప్రవేశపెట్టదలచినప్పుడు అమార్పుచే కర్ణాటకసంగీతముయొక్క విలక్షణత లోపించుచుండెను అట్టి సంగీతముపినులవిందుగనున్నను రక్తానందమునీయజాలదు-కనుక కర్ణాటక సంగీతము-ఒక్క కర్ణాటక గీతమే కాదు,భారతీయ గీతము, పాశ్చాత్య సంగీతముకంటె శ్రేష్ఠమైనదని నేనుగ్రహించితిని-

దీని ఆశయము

విషయసుఖములకలిగించుట కర్ణాటక సంగీతముయొక్క ఆశయము గాదు-పిల్లలకుజోల పాడుటకుగాని, రాజులనుండి పారితోషికములందుటకుగాని మన సంగీతముద్దేశింపబడలేదు-సంసారక్లేశములనుండి ఆత్మబంధములనుండి విడివడి పరబ్రహ్మసాక్షాత్కారము పొందుటయే కర్ణాటక సంగీతముయొక్క ప్రయోజనము-

సభలలో సంగీతము

సంగీతమునమ్ముకొనరాదు-అది మహాపాపము వివ గాయకులు బ్రతుకుటెట్లు! పూర్వము గాయకులను రాజులుపోషించెడివారు-కానియిప్పుడు జనసామాన్యము గాయకులకు యజమానులైరి-ప్రజలయిచ్ఛననుసరించి గాయకులు పాడవలసివచ్చినది ఇందుచేగాయకులు భావ, రాగ, తాళములలో దేనిమైనను తనయిష్టమువచ్చినరీతిని ఇపుడు కాదు ఈసందర్భమున ప్రజలకోరికమనవి ప్రజలు తమ యిష్టప్రకారము గాయకులుపాడవలెనని కోరరాదు గాయకునిప్రత్యేకమార్గములకుప్రోత్సాహమీయవలెను

సాహిత్యము-భాష

ఈసందర్భమున సాహిత్యముయొక్క భాష విషయమై ఒక్కమాట చెప్పదగియున్నది- కర్ణాటకసంగీతములో సాహిత్యము ప్రధానమైనదైనను అకలుదాని యవసరమేలేదనుట వీలుకాదు-అసలుసాహిత్యమే అవసరములేనిచో కృతులెందుకు? సంగీతములో కృతులకు స్థానమున్నచో ఆకృతి యర్థము తెలిసికొనుటవలన, భావము, రాగము తాళము, చక్కగా అర్థముచేసికొనవీలుండును- తెలుగు"ఇటాలియన్ ఆఫ్ దిఈస్టు" అనియు నందుచే కర్ణాటక సంగీతముపాడుట కిదియొక్కటే తగినభాషయని పలువురనుచున్నారు ఇది యిట్లుండ- అరవములో తేవారం, తిరువాయిమొళి, మొదలగు ప్రాచీన గీతము లెన్నియో కలవు-అరవమురానివారికి అరవపాటలు కర్ణకఠోరముగానుండును అట్లే తెలుగురానివారికి తెలుగు పాటలు కర్ణకఠోరముగానుండును, మా తెలుగు దేశములో చాలమందిపండితులకు వైష్ణవదేవాలయములలో పాడు తమిళపదములు బాగుగ తెలియును-ఇట్లే తమిళదేశముకూడ తెలుగుపండితులున్నారు. మద్రాసులో తెలుగువారు, అరవవారు సంగీతసభలలో పాల్గొనుచున్నారు- బ్రాడుకాస్టింగుస్టేషనువారు పాడించు పాటలు కూడ తెలుగువారు, అరవవారును వినుచున్నారు కనుకనిందు కేవలముదేశముయొక్క భాషమాత్రమే అభిమానించుచో గాయకకీర్తిముప్పవాటిల్లును ఆంధ్రులద్రావిడులను, తమిళులు ఆద్రావిడులు పరస్పరాధీనములు, దీనికిదేశము, సంప్రదాయము, సంఘము,మతము, రాజకీయములు- ఈరెండు తెగలవారికిమధ సమానలక్షణములు కలిగియుండుటకారణము తమిళదేశంలో ఉన్నంతవరకు సంగీతప్రవీణులు ఆంధ్రదేశమునుండి ఆంధ్రదేశంలో ఒకచోట ఒకబ్రాడ్‌కాస్టింగుస్టేషను ఉండినయెడల, సాహిత్యభాషను గూర్చి వివాదమేర్పడియుండెడిది కాదు ఇప్పుడు తమిళులు తమకు తెలిసియున్న తెలుగుకర్ణాటక గీతములను కాలగర్భములో విస్మృతములుకాకుండ ఒకతరమునుండి ఇంకొకతరమువారికి అందజేయుచుండ తగిన ధర్మకర్తలైయున్నారు

జానపద గీతములు

ఇటీవల జానపద గీతములపై గాయకులదృష్టి ప్రసరించినది-వీటిరూప నాటకగలయభిమానముపొరము-వీనిలోనేను ఒకటిరెండు వాయించిమాకగలను నేనువానిని వాయించినప్పుడెల్ల సభ్యులు చాలఆనందించుచున్నారు, ఇవి రెండురకములు. ఒకటి, భగవన్మహిమలు గానముచేయునవి,రెండు కార్మికకర్షకజనము వదలియున్నప్పుడు ఆనందమునకు సంగుసవి ఇప్పుడివి ప్రచారములోనున్నవి బాపన, ఏడింతామణిగోడ్, జేకకలోనిభో పాడుచున్నారు ఇవికాలప్రభావమున కొండ్లపాటలు, కోలపాటలు, మొదలగుచున్నవి- కనుక మనజానపదగీతములే తెంచునేమాయని సార్థకము జనసామాన్యమునకు ఆనందము నిచ్చు జానపదగీతములను మహోన్నతమును కలిపకుండజూచుట మనఅందరి కర్తవ్యమైయున్నది,"

——

చేపలెక్కువగాతినేవారు

——

జపానులో సాధారణమొకడు సంవత్సరమునకు ౫౫ సేరుల చేపలు తిందురని ఇటీవలప్రకటించినలెక్క, వల్ల తెలియుచున్నది ఇంత ప్రపంచములో ఏదేశమునుగాని తినినట్లులేదు యూరోపుఖండమందలి డెన్మార్కు, నార్వే, స్వీడను లలో ఒక్కొక్కరు సంవత్సరమునకు ౪౦సేరులు చేపలు, ఇంగ్లాండులోఇక్కడ ౩౫పౌనుల చేపలను కెనడాలో ౨౫పౌనులను, అమెరికాసంయుక్తరాష్ట్రములలో ౧౩పౌనులనుతిందురు ఆమెరికాలోఇప్పుడున్న పరిమాణమును హెచ్చించుటకై ప్రచారము జరుగుచున్నది

——

ఆంధ్రరాష్ట్రసిద్ధి భవిష్యన్మంత్రివర్గపు బాధ్యత

సర్ విజయాగారి సూచనలు

చెన్నపురి ఆంధ్రమహాసభ-రజతోత్సవము

చెన్నపట్టణం డిసెంబరు ౨౧

శనివారము ప్రారంభమైన చెన్నపురి ఆంధ్రమహాసభ రజతోత్సవములను ప్రారంభము చేయుచు ఆంధ్రమహాసభాధ్యక్షులగు సర్ విజయానంద గజపతిబహద్దరు గారు యికముందు ఈ రాష్ట్రమున మంత్రివర్గమేర్పడునపుడు ఆంధ్రరాష్ట్రమును విడదీసెదమని వారు ప్రతిజ్ఞ గైకొనవలెనని సూచింగిరి. రాయలసీమవారికి క్రొత్తగా నేర్పరుపబడిన బాధ్యతగలదనియు నొక్కిచెప్పిరి. వారి ఉపన్యాసములోని ఈ క్రిందిభాగాలు గమనించదగినవి:

అతికాలము తక్కువైనందునను, ఇంకను కొన్ని కొన్ని అంశములను గురించి అప్పటికి సవిస్తరముగ తెలుసుకొనని హేతువుచేతను విశాఖపట్టణము ఆంధ్రమహాసభ అధ్యక్షోపన్యాసములో ఆ విషయములను సాకల్యముగ చర్చించలేకపోతిని కావున, కొన్ని సద్విషయములను గురించి మాటాడుటకు వారు నేను మీరవకాశము కల్గించినందుకు కృతజ్ఞుడను.

(అంతర్వివాహములు, పండుగలు, పర్వములు, మతసంబంధమైన సమావేశములు మొదలైనవాటిద్వారా బ్రిటిషు ఆంధ్రులకూ, రాష్ట్రేతరాంధ్రులకూ సంబంధబాంధవ్యములు వృద్ధికావలెను. ఆంధ్రైక్యమునకు రాజకీయ వేదికయొక్కటే సాధనము కాదు.

ఆంధ్ర రాష్ట్రోద్యమము ముస్లింసోదరులకు ప్రతికూలముగ పరిణమించినదానిని అనేక తావులనుండి వాకబులు ప్రత్యుత్తరములు వచ్చినవి. ఎంతమాత్రము కాదని ఘంటాపథముగ చెప్పుచున్నాను—ఆంధ్రోద్యమము సర్వతోముఖమైనది. ఎల్లరను తనలో ఇముడ్చుకొనునట్టిది—కాని, "ఆంధ్రరాష్ట్రమేర్పడినచో ఉన్న దానికి తోడుగా కాంగ్రెసు రాష్ట్రమేర్పడి నవ ప్రభుత్వభయమును బాపుటకు మాత్రము నేనుపూనుకొనజాలను. కాంగ్రెసు అనగా జాతీయతకు మరొక రాష్ట్రమేర్పడునని ప్రభుత్వమునకు భయము జనించినచో, అట్టిభయము యథార్థము కావలెననియే వాంఛ—కాంగ్రెసు ఏనాడు చట్టసభ్యుత్వమును కార్యక్రమము వహించెను? అనాడే— ఇప్పటివరకు గాని మరొకప్పుడు ఆంధ్ర రాష్ట్రము నేర్పరచితీరెదమను శపథమూనవలెను. కాంగ్రెసు నుంచి కనీసము అట్టి వాగ్దానమునైనను మనము బడసితీరవలెను,

అమెరికా భయము బ్రిటనుకు తీరినది

కాంగ్రెసువారు తిరిగిపదవులు స్వీకరించవలెనని మన ప్రభువులు ఆరాటపడుచున్నారని కొందరనుచున్నారు. కాంగ్రెసువారు తిరిగిపదవులంగీకరించవలెనని మన అధికారులేమియు వాపోవుటలేదు. ఒకప్పుడు అమెరికాను మంచిమాట చేసుకొనవలెనని బాగుండదని బ్రిటను అనుకొనుచుండెను. ఇక అమెరికా కచ్చకట్టి యుద్ధరంగమున దిగినది గనుక, అమెరికా ఏమనుకొనునో అను భయము కొంచెము బ్రిటనుకు తీరిపోయినది—ఇక ఎవ్వరేమను కొందురో అను భయము మరి రానురాను తీరిపోయినది—ప్రపంచమంతయు యుద్ధజ్వాలలో ఆహుతి అగుచున్నది.

వేడికోలు

చివరకు ఒక్కమాట చెప్పెదను—తనకు మాలిన ధర్మము లేదను సామెత అగస్త్యదిత్యమేగదా! ఆంధ్ర రాష్ట్రసిద్ధియే మన జీవితపరమావధి—అందులకే మనము పానీయము బుఱ్ఱ త్రావినను కుడిచినను వాసనిద్రాభోజనాదులు సలిపినను, అహర్నిశము, అహరహము ఆంధ్రరాష్ట్రము చింతన చేయవలెను— ఆంధ్రరాష్ట్రసిద్ధికి కంకణము దాల్చి, ఆంధ్ర రాష్ట్రమును చింతన చేయుచూ, ఆంధ్రరాష్ట్రమునకై కృషి చేయుచూ ఆ ప్రోద్యమమును శరవేగమున ముందుకు గొనిపోవలెను—మన యావచ్ఛక్తిని బుద్ధిని ఆంధ్ర రాష్ట్రసాధనకై వినియోగించవలెను—ఐకమత్యము లేనిచో, మనము గడ్డిపోచకు గూడ కొరగామని హెచ్చరించుచున్నాను. రాయలసీమ సర్కారు ఆంధ్రులు ఏకగర్భజనితులని మరువరాదు— వీరి రక్తనాళము లందు ప్రవహించు రక్తము ఒక్కటేనని మనవి చేయుచున్నాను, మన రాయలసీమ సోదరులకు కష్టనిష్ఠురములు అలవాటులై యున్నది— వారి కోరలెంతయు న్యాయమైనవి—వారికి ఏది అవసరమున్నదో అది అంతయు జరుగునటుల చూడవలసిన విధి మనది.

మాస్కో పడినా భయములేదు

వెర్నాన్ బార్ట్లెట్ గారి వ్యాసము

(మన ప్రత్యేక విలేఖకునుండి)

వెర్నాన్ బార్ట్లెట్ గారు ఒక వ్యాసములో జర్మనుల మాస్కోకు పోవు కోర్కెలో ఇంకా చాలదూరమున ఉన్నారని యువారలు తవటాంకులుయున్న గువాటితో ఇరుకగు బురదతోటలమీదుగా రష్యనుసేనలతో నిండిన దేవదారువృక్షముల అడవులగుండా పోగల్గుటకష్టమనియు వ్రాసి వారు ఒకవేళ అట్లుపోయిన మాస్కోను పట్టుకొని అక్కడ నవేరే ప్రభుత్వము నేర్పాటు చేసినను భయములేదనుచున్నారు. మాస్కోకు కొంత పేరున్నందువల్ల అక్కడినుండి వెడల ఆజ్ఞలకు బద్ధులైయుండుట కలవాటుపడిన రష్యన్వ్యవసాయకులు అనేకులు క్రొత్తగా ఏర్పరచబడిన శత్రుప్రభుత్వాజ్ఞలకు కూడ బద్ధులైయుండవచ్చును. కాని మాస్కో పేరుకంటె స్టాలిను గారిపేరే ఎక్కువ. అందువల్ల స్టాలిను గారు ప్రభుత్వమును ఎక్కడికిమార్చిరో నని అక్కడినుండి ఆజ్ఞలు పంపించి వప్పటికి ప్రజలువినుచుండగలరు అని బార్ట్లెట్టు గారను చున్నారు, మాస్కోలోను లెనిన్గ్రాడులోను ఎక్కువమున్నవి ఇటీవల రష్యావారి యుద్ధావసరములకు కావలసినసరుకులో గొప్పభాగము మాస్కోనుండియే వచ్చుచుండేది. కాని ఇప్పుడు మాస్కో లెనిన్గ్రాడులయందలి యంత్రములు ఉరల్ పర్వత ప్రాంతములకును ఇతరజిల్లాలకును చేర్చబడినవి—అవి అక్కడ ప్రస్తుతము పనిచేయుచు వాటినుండిసరకులు ప్రవాహముగా రష్యాసేనలకు వచ్చుచుండుటకు అనేక మాసము లగునట్టివచ్చు, ఈలోగా బ్రిటిషు సామ్రాజ్యమునుండియు సరకులనేకం రష్యను అందుకొని యుండవలెను అయినప్పటికిని జర్మనులు మాస్కో లెనిన్గ్రాడులలో వశపరచుకొన్న పరిశ్రమలవల్ల వారలకు ప్రయోజనము కాకేసస్ ప్రాంతమందలి పెట్రోలును వశపరచుకొనగలుగువంతవరకు సిద్ధించజాలదు. ఈలోగా ఆత్మవిశ్వాసము ధైర్యముగల రష్యనులు చలికాలమువల్ల అనుకూలమైన ఈ సమయములో జర్మనులను వెనుకకు తరిమివేయుచునేయున్నారు,

---

స్పెయిను వైఖరి

ఇపుడు జరుగుచున్న జపాను అమెరికాలయుద్ధమందు స్పెయిను ఎటుగాని దిగిపోరాదని స్పెయిను మంత్రియగు జనరల్ ఫ్రాంకో గారు ఈ డిసెంబరు నెల ౨౨వ తేదిన ప్రకటించిరి.

Golkonda Patrika

Volu 16 — No 66 | *Published on every Monday and Thursday – Hyderabad Dn* | 29—12—1941

యుద్ధ వార్తలు

(మొదటి పేజీ తరువాయి)

[illegible]

అమెరికాలో బ్రిటిషు ప్రధాని

బ్రిటిషు ప్రధాని చర్చిల్ గారు తమ ప్రభుత్వపు సైనిక నిపుణులనేకులను వెంటబెట్టుకొని అమెరికాకు చేరినారు. అక్కడ వారు రూజ్వెల్టు గారితో డిసెంబరు ... తేదినుండి సంభాషించుచున్నారు. [illegible]

రూజ్వెల్టు-చర్చిలుగారల సంభాషణల సమాచారములు [illegible]

స్వతంత్ర ఫ్రెంచి నౌకల చర్య

[illegible]

లిబియాలో యుద్ధము

[illegible]

జర్మనీ, ఇటలీల క్రొత్త ఎత్తులు

[illegible]

భాగల్పూరులో మహాసభ నిషేధపు అమలు

బీహారు హిందూ నాయకుల అరెస్టులు

బీహారు రాష్ట్ర హిందూ మహాసభ యొక్క ప్రధాన కార్యదర్శియగు పండిత్ భారతమిశ్ర గారు శాంతిభంగము చేసినారను నెపముపై డిసెంబరు ... తేదిన పోలీసువారిచే అరెస్టు చేయబడినారు. భారతదేశరక్షణ నియమావళిక్రింద బాబు సత్యనారాయణ ప్రసాదు గారు పోలీసులచే పట్టుకొనబడినారు. [illegible]

[illegible]

... ఎనుగు ... నుండి వివిధ రాష్ట్రములనుండి వచ్చిరి. ... గారు ప్రయాణము చేసిన రైలుబండి భాగల్పూరు రైలుస్టేషనుకు డిసెంబరు ... తేది మధ్యాహ్నము చేరినంతనే ... పోలీసులు ... అల్లరి లేవలేదు.

ఇప్పుడు బెంగాలు మంత్రియు — అఖిల భారత హిందూమహాసభయొక్క ఉపాధ్యక్షుడు నగు శ్యామప్రసాద ముఖర్జీ గారు, బెంగాలు హిందూ నాయకుడగు ... భాగల్పూరుకు పోవుచుండగా ... అరెస్టు చేయబడిరి.

[illegible]

మహాసభ జరిగిన విధము

[illegible]

రాజకీయ బ్రిడ్జి ఆట

డాక్టర్ పట్టాభి గారు ఇప్పటి హిందూస్థాన పరిస్థితిని గురించి ఇట్లు అభిప్రాయమిచ్చినారు.

"రాజకీయస్థితి ... బ్రిడ్జి ఆట ... [illegible]

[illegible]

Printed and Published by G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn Editor S Prathapa Reddy B A B.L